# జమీన్ రైతు

Regd. No. H NL. 18
స్థాపితం: 1930
2-1-1987
శుక్రవారం
12 పేజీలు [illegible]

[illegible] నెల్లూరు [illegible]

[illegible] నెల్లూరు [illegible]


# ఎన్టీఆర్ పై ఎన్జీఓలు కక్ష సాధిస్తారా?

[illegible] శ్రీ [illegible] రాష్ట్ర [illegible] కుమారం చేస్తున్నారు. [illegible] ఎన్. టి. రామా[illegible] రామారావును ఎంతగా తిడితే [illegible] కాంగ్రెసు [illegible] 'వేడి' పుట్టించడానికి ఈ [illegible] రామారావుపై [illegible] ఎత్తు[illegible] అయన వివరిస్తున్నారు. [illegible] ఈ విధంగా తిడితే ఏమి ప్రయోజనం? ఆ పార్టీ నాయకులు రామారావును [illegible] ప్రజల దృష్టిలో [illegible] కాంగ్రెసు కార్యకర్తలలో విశ్వాసం కలిగించడానికి, కేంద్రంలో తన స్థానాన్ని [illegible] ఈ ధోరణి [illegible] ఉపయోగ పడుతుందని ఆయన నమ్ముతున్నారు. [illegible] తెలుగుదేశం ప్రభుత్వాన్ని కదిలించడానికి [illegible] నిర్మాణాత్మకమైన మార్గం ఏదైనా సూచించే సలహాదారులు నాయకత్వాలు కావాలని [illegible] వెంగళ రావుతో [illegible] అయనను వెంగళరావుతో పోల్చుకుంటారు. [illegible]


మా హైదరాబాదు ప్రతినిధి


[illegible] ఎన్నికలలో [illegible] రామారావు స్థాయి రాష్ట్ర నాయకుల స్థాయికి పడిపోతుందని వారి అభిప్రాయం. [illegible] ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ స్థాయిలో ఆయనను నిలబెట్టాలని [illegible] రామారావును పోల్చవలసింది ప్రధానమంత్రితోనని వారు భావిస్తున్నారు. అందుకే రామారావు ఒక్క [illegible] వెంగళరావు [illegible] రామారావును [illegible] ఒకసారి రాష్ట్రానికి వచ్చి [illegible] ఎన్నికలవరకు కొనసాగే వ్యవహారమే!

అంతే కాదు రాష్ట్రప్రభుత్వం [illegible] ఒక కమిటీని కేంద్రం వేయించగలిగారు. [illegible] వారంలోనే కేంద్ర బృందం రాష్ట్రానికి వచ్చేట్టు ఆయన చూస్తారు. [illegible] జనవరి 20 ప్రాంతాలలో ఒక నివేదిక ను ఆ కమిటీ కేంద్రానికి ఇచ్చేట్టు చూస్తారు. ఆ కమిటీ పేర్కొనే [illegible] ఆయన బహిరంగం చేస్తారు. [illegible] ఎన్నికల [illegible] ఆయుధంగా ఉపయోగిస్తారు. రాష్ట్రాన్ని ఆర్థిక దిగ్బంధంలో [illegible]

మొత్తంమీద వెంగళరావు [illegible] నాయకులే వేస్తున్నారు. [illegible]

## వెంగళరావు తిట్లు మరీ వెగటుగా వున్నాయి!

[illegible] కాంగ్రెసును, రాష్ట్ర [illegible] శ్రీ వెంగళరావు [illegible] అందువల్ల ఎదురుగా [illegible] తెలివైన మార్గాన్ని ఆయన [illegible] తెలుగుదేశంలో [illegible] వెంగళరావు [illegible] రామారావు [illegible] తెలుగుదేశం [illegible]

## సమ్మెతో ప్రతిష్ఠ పెరిగినా సమస్య పరిష్కారంకాలేదు!

కేంద్రం నిధులు [illegible] రాష్ట్ర [illegible] కేంద్రమంత్రి [illegible] రామారావు [illegible] వెంగళరావు [illegible] తెలుగు దేశం [illegible] ప్రజాభిప్రాయం [illegible]


—7వ పేజీ


## రాజ్ నారాయణ్ అస్తమయం

భారతరాజకీయాలలో విచిత్రపురుషుడు, తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతటి మేటి నాయకుడినైనా ఎదిరించి నిలబడగల్గిన శ్రీ రాజ్‌నారాయణ్ (69) [illegible] రాత్రి కన్నుమూశారు. ఇందిరాగాంధీ, మొరార్జీదేశాయ్‌ల పదవీచ్యుతికి కారకుడాయన. చరణ్‌సింగ్ వెంటనుండి జనతాపార్టీ పతనాన్ని పురికొల్పింది ఆయనే! వాదాలత్వం, [illegible] విదూషకుడిగా [illegible] విశ్వాసాలు కల్గిన సోషలిస్టు రాజనారాయణ్!

[illegible] ఆయన స్థానమెట్టిదైనప్పటికీ, 1970 దశకం రాజకీయాలను రచించే భావి చరిత్రకారులెవరూ రాజ్ నారాయణ్‌ను విస్మరించలేరు.

# నెల్లూరు వార్డులను గందరగోళం చేస్తున్నారా?

నెల్లూరు మునిసిపల్ వార్డుల పునర్విభజన కార్యక్రమం పూర్తయింది. కమిషనర్ శ్రీ ... రెడ్డి నెల్లూరులోని వార్డులను ... ఈ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రెండుమూడు రోజుల క్రితమే ఇవి హైదరాబాదు వెళ్ళాయి. అక్కడ ... ఆమోదించి తిరిగిరావాలి. కొత్తవార్డులకు అధికారికంగా ఆమోదం ఏర్పడ...

వార్డుల పునర్విభజనను అధికారులు చాలా శ్రమ తీసుకున్నట్లున్నారు. ఈ పని చేపట్టిన రాజధానినుండి వర్తమానం వచ్చేసరికి మునిసిపల్ ఆఫీసులో పెట్టి ... అంతా ... చేసిపోయారు. కమిషనరు, టౌన్ ప్లానింగ్ ఆఫీసరు టౌనును కొత్తవారు; వారికి టౌనులో అన్ని మూలలకు దారులైనా తెలుసా అన్నది అనుమానమే. టౌనులోని వివిధ ... పౌరుల అనుకూలతావసరాలను ... వంటి విషయాలపై వారికి అవగాహన ... !

... పెట్టి, వాటి దార్లు తెలియకుండా వార్డుల విభజన ... ఎలా వుంటుంది ... అనే వారికి ... కొత్త వార్డుల రూప...

> ## మునిసిపాలిటీలో వార్డుల సంఖ్య 44 కి పెరిగింది- అందులో సగం రిజర్వుడట!

రేఖా విలాసాలను పరిశీలించి చూస్తే కాని అర్థమైపోతుంది.

టౌనులో ఇదివరకు 28 వార్డులుండేవి: ఇప్పుడు వాటి సంఖ్యను 44 కు పెంచారు. అంటే 16 వార్డులు పెరిగాయన్నమాట. ఐతేళ్ళలో 57 శాతం పెరుగుదల విశేషమే. ఇదివరకు హరి...

జనులకు 4, గిరిజనులకు, మహిళలకు రెండేసి వార్డులు రిజర్వు చేశారు: ఇప్పుడు హరిజనులకు 6, గిరిజనులకు 3, మహిళలకు 4 రిజర్వుచేయడమేగాక, కొత్తగా 9 వార్డులను వెనుకబడిన తరగతులవారికి రిజర్వు చేశారు. ఈ లెక్కప్రకారం మొత్తం 22 వార్డులు (50 శాతం) రిజర్వుడు అయ్యాయన్నమాట.

81 ఎన్నికలలో 28 వార్డులకు సాధారణ కౌన్సిలర్లు, రిజర్వేషను వార్డులలో ఆరుగురు కౌన్సిలర్లు ఎన్నికైనారు. ఇదువరకే వార్డుల సంఖ్య 28 అయినా కౌన్సిలర్లు 36 మంది వుండేవారు. ఇప్పుడుకూడా అ పద్ధతే అనుసరిస్తారా, లేక రిజర్వేషను వార్డులలో మామూలు కౌన్సిలర్లు లేకుండా ఒకేసారి ఒక అభ్యర్థినే ఎన్నిక జరుపుతారా అన్న విషయం తెలియదు. డబుల్ వార్డుల పద్ధతిలో అయితే మన కౌన్సిలర్ల సంఖ్య 66 కి పెరుగుతుంది. ఇంత మంది కి

—కొరవ 10వ పేజీలో

# వెంగళరావుగారూ, జిల్లా సంగతి ఏమి చేశారు?

తెలుగుదేశం ప్రభుత్వ విధానాలను, ముఖ్యమంత్రి రామారావుగారి నిజరూపాలను గూర్చి శ్రీ జలగం వెంగళరావు పిసిసి అధ్యక్షుడైనప్పటినుండి నిశ్చయం బట్టబయలు చేస్తున్నారు. కేంద్ర మంత్రి అయిన తర్వాత తెలుగుదేశంపైన తన పోరాటాన్ని వెంగళరావుగారు పుర్వకం ... ప్రతిపక్ష పార్టీకి నాయకత్వం వహించేవారు అధికార పార్టీని ... ఆ పదవికి ... న్యాయం చేసే అవుతారు.

కాని చెప్పుకొన్న విషయాలను వెంగళరావుగారు పార్టీలోని ఇతరులకు వదిలి పెడితే బాగుంటుంది. చంద్రబాబు నాయుడు, శ్రీనివాసులురెడ్డి వంటి పిల్లకాయ... తెలుగుదేశం పార్టీలోని ... నాయకులు ... గురించి వెంగళరావు ... విమర్శించడం ... పత్రికలకు ... చేవారికి

మనకు కష్టంగా వుంటున్నది. ముఖ్యమంత్రి రామారావుగారు తాను పెద్ద నాయకుడైపోయినట్లు, తాను మౌనం

> ## సంజీవరెడ్డి రాజకీయాలు ఈ కాలానికి సరిపడవు- చెల్లవు!

పాటించి వెంగళరావు మీదకు తన అనుయాయులను పురిగొల్పుతున్నారు. వారందరూ వెంగళరావును ఎంత హీనంగా విమర్శిస్తే, అన్నగారి దగ్గర వారికి అంత పాత్రం కావచ్చుననే పుట్టె

క్యంతో పోటీపడుతున్నారు. వెంగళరావుగారు ప్రస్తుతం పి.సి.సి. అధ్యక్షులేకాదు; బలమైన శాఖను నిర్వహిస్తున్న కేంద్ర మంత్రికూడా. ఆయనసైతం రామారావుగారి నాటకాలను ప్రజలకు ... విడిచిపెట్టి ... కాంగ్రెస్‌లోని ఇతర నాయకులకు వదిలిపెట్టి, తాను హుందాగా వుండడం బాగుంటుందేమోననిపిస్తుంది.

అనలు తెలుగుదేశం విధానాలను, ముఖ్యమంత్రి వాగ్దానాల నిజరూపాన్ని వెంగళరావుగారో, రోశయ్యగారో మరొకరో పత్రికలలో విమర్శించడంకాదు ... పార్టీపరంగా జరగాలి. కేంద్రం ఇచ్చే నిధులను తమపార్టీప్రయోజనాలకు, ప్రచారానికి తెలుగుదేశం ప్రభుత్వం వినియోగించుకుంటున్నదని వెంగళరావు వంటి నాయకులు విమర్శిస్తున్నారు. గ్రామీణపథకాలు, ఇతర కార్యక్రమాల నిధులు దుర్వినియోగమైపోతున్నాయని ఆరోపిస్తున్నారు. ఐ.ఎ.ఎస్. లు, ఐ.పి.ఎస్. లు సైతం తెలుగుదేశం కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్నారని, నిర్మాణాలలో తెలుగుదేశం పార్టీవారి ప్రమేయం ఎక్కువగా వుంటున్నదని ప్రకటనలు చేస్తున్నారు. ఆధారాలులేని అటువంటి ప్రకటనలవల్ల ప్రయోజనం లేదు; అవి ప్రజలమీద ఎటువంటి ప్రభావాన్ని కల్గించవు. వ్యక్తుల పరంగా కాకా రోజూ ప్రకటనలు రావడం విలువ లేకుండా పోతుంది. అదంతా పార్టీపరంగా జరగాలి: ఏ జిల్లాకు ఆ జిల్లాలో జరగాలి; గణాంకాలతో ... స్పష్టమైన సాక్ష్యాలతో, ఋజువులతో ... నమ్మకం కల్గించేటట్టు, ... తెలుగుదేశం పట్లవున్న భ్రమను నడలించగలిగేటట్టు వుండాలి. ఈ

—కొరవ 8 వ పేజీలో



# పినాకిని తీరం

## ఆత్మకూరు

### మునుగు పిరుడు!

శనివారం (27 తేది) ఉదయం ఆత్మకూరు నుండి టెలిఫోన్ కాల్ అన్నారు; ఎత్తుకుంటే ఎవరో మునుగువీరుడు. పేరు చెప్పడు. పరమ మొరటుగా ప్రాగినవాడి వలె బెదరింపుగొంతుతో ఆత్మకూరును గూర్చి జమీన్దైతులో ఏమేమో వ్రాస్తున్నావు అంటూ మాటలాడుతూ ... అంటూ గొడగను మొదలుపెట్టాడు. అటువంటి అనాగరికునితో మాట్లాడలేందని ఫోను పెట్టేశాను.

ఆత్మకూరునుండి ఎవరు ఫోను చేసారు? ఎవరికి సంబంధించిన మనిషి ఫోను చేస్తారు? ఎవరిమీద వ్రాసినందుకు ఫోను చేస్తారు? అవ్యక్తి చెప్పలేదు ఆ వ్యక్తికి తెలిసి చేశాడా లేక తెలియక చేశాడో తెలియదు. ఆ ఫోనుకాల్ ఎవరికోసమో, అ బెదరింపు ఎవరికోసమో, పూహించడం మాత్రం కష్టంకాదు.

ఇటువంటి బెదరింపులు, మూకీ బెదరింపులు, ముసుగు వ్యవహారాలు మాకు కొత్తేమీకాదు. 1952 లో నెల్లూరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఏ.సి. సుబ్బారెడ్డి, కమ్యూనిస్టు అభ్యర్థిగా ... స్వతంత్రులుగా పొన్నలూరు వీరరాఘవరెడ్డి గారలు పోటీ చేశారు. వీరరాఘవరెడ్డిగారు మాజీ కాంగ్రెస్ వాది; ... స్వతంత్ర్య వీరుడే. పైగా ఏ.సి., ఆయన స్నేహితులుకూడా. అటువంటివారు వీరరాఘవ రెడ్డిగారు కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా ఎందుకు పోటీచేయవలసివచ్చిందో నాకు తెలియదు. ఆయన తర్వాత కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ అయ్యారనుకోండి. మేము సహజంగా కాంగ్రెస్ అభ్యర్థిని బలపరచాము; స్వతంత్ర అభ్యర్థులు గెల్చినా దండగ అని విమర్శించాము. వీరరాఘవరెడ్డిగారికి విరుద్ధంగా తననిలబెట్టిన ... ఒకరు ఒకరోజు రాత్రి ఫోను చేశారు; "వీరరాఘవరెడ్డికి వ్యతిరేకంగా వ్రాస్తున్నారు, జాగ్రత్త" అని దబాయించారు. "ఇటువంటి బెదరింపులకు భయపడే వారు ఎవరూ లేరు; మీరే జాగ్రత్తగా వుండండి" అని మర్యాదగా చెప్పాను. పత్రికలో నేను గురియైన మొదటి బెదరింపు అది. ఈ మూడున్నరదశాబ్దాలుగా ఎన్ని బెదరింపులకు గురికావలసి వచ్చిందో, ఎందరి ఆగ్రహాలకు గురికావలసివచ్చిందో, ఎన్ని ఉద్యమాలతో సిద్ధాంతం కోసం కష్టనష్టాలను ఎదుర్కొని నిలబడవలసివచ్చిందో లెక్కలేదు. వ్యతిరేకులుగా వున్నవారు స్నేహితులయ్యారు, స్నేహితులు విరోధులయ్యారు; దగ్గరగావుండి దూరమైనవాళ్ళు, దూరంగావుండి దగ్గరైనవాళ్ళు వున్నారు. కాని మా మార్గం మాత్రం ఎక్కడవలనే తొణకు బెణుకూ లేకుండా సాగిపోతున్నది!

అటువంటప్పుడు ఆత్మకూరు ఫోను బెదరింపు దూదిపింజంతో సమానం కాదా? ఇటువంటివాటివల్ల నష్టంకలిగేది బెదరించిన వ్యక్తికి కాదు; ఎవరికోసమైతే, ఎవరి ప్రేరణతో అయితే ఆవ్యక్తి బెదరించాడో, అవ్యక్తికి తెలియని ఓ ప్రమైన నష్టం!

## పట్టాభిరామరెడ్డి

### రీడింగ్‌రూం పెద్దదైంది!

ఐవుకే హాలు ఆవరణంలోవున్న స్వర్గీయ వేదాల పట్టాభిరామరెడ్డి రీడింగ్ రూమును స్థలంలేక విస్తరింపజేసింది; కొంతెం హెచ్చుతగ్గులుగా రెండుజన్మలు వుండుండమనుకుంటాను. క్రిందపైవర్తిస్తే అభివృద్ధింబడిన నాలుగులక్షలన్నమాట.

పట్టాభిరామరెడ్డి తనజీవితకాలంలో శాశ్వతంగావుండే పెద్ద దానం ఏమిచేయలేకపోయారు. ఆ కొరతను ఆయన సతీమణి శ్రీమతి సుజాతమ్మగారు ఆ భర్త పేరు శాశ్వతీకరించింది. పదివేల దానానికి పదిలక్షల పర్తినిటి చేసుకొనేలోపలివి. పట్టాభిరామరెడ్డి రీడింగురూం రెండంతలైతే సంతసించలేదు, దానమంటే ఇది దానం! ఈ సందర్భంలో సుజాతమ్మగారిని, సోదరి అభిప్రాయాన్ని చిత్తశుద్ధితో నెరవేరుస్తున్న ... అభినందిస్తున్నాము.

ప్రోగ్రసివ్ యూనియన్ గ్రంథాలయం వున్న భవనం జరుకు కావచ్చేయారు, శిథిలావస్థలో ... విశేషమయం! రీడింగురూములోని ఒక అంతస్తుకు గ్రంథాలయాన్ని మార్చి, ఇంకో అంతస్తుకు తన నాలయానికి పుత్రయోగిస్తారట, ఇది చాల మంచిపని.

తగిన భవనమైతే ఏర్పడిందిగాని ప్రోగ్రసివ్ యూనియన్ గ్రంథాలయం ప్రోగ్రెస్‌మాత్రం ఎక్కడో ఆగిపోయింది. విలువైన పాతగ్రంథాలు వందలవేలు విద్యావంతుల రౌర్యానికి లోనుగావడమే గాదు; కొత్తపుస్తకం ఒక్కటిలేదు. రీడింగురూంలోకూడా పత్రికలేమీ వుండవు. ఇంతటిపేరుకప్తూరివారు అంటారే, అట్టువంటి ప్రోగ్రెసివ్ యూనియన్ పేరు గౌరవప్రదంతో ... వుంది. ఇంతందుకు; దానికి తగిన లైబ్రేరియన్ సైతం లేదు; జీతం ఇవ్వడానికి నిధులులేవు. ఇంతటి పేరుకలిగిన ... నెల్లూరియులకు అవమానకరమైన విషయం. లైబ్రరీని ఆధునికం చేసేందుకు, పఠనాలయాన్ని ఆకర్షణీయం గావించేందుకు, వాటి పరిరక్షణనిర్వహణకు నిధులుకావాలి. చిన్నమొత్తం చాలదు. పెద్ద మొత్తమే కావాలి, దానికి పెద్దలెవరైనా పూనుకొని నెల్లూరుకు కీర్తినితెస్తున్న సంస్థలలో ఒకటైన ప్రోగ్రెసివ్ యూనియన్ గ్రంథాలయాన్ని దీనదశనుండి తెలుగులోకి తేసుకరావాలి!

అదేంపాపమోగాని, పేరుపొందిన పెద్దలెవరైనా వచ్చిపోయేసరికి కనబడేటట్టు లేదు... దిగింపడం; వినాయకుని గుడి కట్టించి ఒక కుటుంబానికి బ్రతుకుతెరువు కల్పించడంకన్న, ఆర్. ఎల్. రెడ్డిగారు చిరకాలం తాను అధ్యక్షుడుగావుండిన ఈ సంస్థ అభివృద్ధినిగూర్చి ... సహాయం చేయలేకపోయారు. ఎందువల్లో ఆయన సంపద వికాసంలో మధ్యలో ... గోపాలరెడ్డిగారిని ... ఆర్. ఎల్. రెడ్డిగారిపేరు కొంతకాలగ్రంథాలయ అభివృద్ధికి వెచ్చించే నిర్వినియోగ పరుస్తామని ... ఆర్.ఎల్. రెడ్డి ... వంద వెయ్యి ... ఏదైనా పెద్దదని చేస్తామనే తలంపు రావడంలేదు. ఆర్. ఎల్. రెడ్డిగారికి ప్రాపకంలేకపోయింది; అట్లాస్తుదారులైనా ప్రోగ్రెసివ్ యూనియన్ గ్రంథాలయ అభివృద్ధికి కోహకమిచ్చి, తమద్వారా సైనా ఆర్. ఎల్. రెడ్డిగారికి ఆప్రాప్తము, పుణ్యము కల్గించదం సార్థకంగా వుంటుంది.

—కొరవ 8 వ పేజీలో

### శుభాకాంక్షలు

1987 మా పాఠకులకు, ప్రకటనదారులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు శుభప్రదం కావాలని మా ఆకాంక్ష. —జమీన్‌రైతు

# జమీన్‌రైతు

## ప్రతీకారమే!

52 రోజులపాటు జరిగిన ఎన్. జి. వో. ల సమ్మె విరమింప బడింది. ఇటీవల ఇంత దీర్ఘకాలం ప్రభుత్వోద్యోగులు సమ్మెచేసిన సాదృశ్యం లేదు. ఎన్. జి. వో. లు ప్రజల అసౌకర్యాన్ని విస్మరించి సమ్మె ప్రారంభించినందుకు విచారించాము; విరమించినందుకు సంతోషించాము; కాని ప్రభుత్వం వారి పొట్టగొట్టడాన్ని మాత్రం మానవతాదృష్టిగలవాడెవడూ మన్నించలేడు!

గతంలో సెక్రెటేరియట్‌లో తనకు జరిగిన అవమానానికి ముఖ్యమంత్రి రామారావు ప్రతీకారంగా, కక్షసాధింపుగా కొద్దిమంది తుంటరులు చేసిన తప్పుకు ఆరులక్షలమందికి శిక్షవిధించడమే ఇది! గతంలో ఎన్నోసార్లు ఎన్. జి. వో. ల సమ్మెలు జరిగాయి; నూరు రోజులపాటు జరిగిన సందర్భాలూ వున్నాయి; ఇప్పటివలెనే ఎన్. జి. వో. లు లొంగిపోయిన సాదృశ్యాలూ వున్నాయి; కాని ఎప్పుడుకూడా సమ్మెకాలానికి వేతనాలు తెగకోయలేదు; తీసుకున్న చర్యలను రద్దుచేయకుండా వుండలేదు. ప్రస్తుతానికి ఇది ముఖ్య మంత్రికి విజయమే కావచ్చు; కాని ప్రభుత్వోద్యోగుల వ్యతిరేకతకు గురియైన ప్రభుత్వం ఎంతోకాలం మనలేదు; గతానుభవం చాటుతున్న సత్యం ఇది. తెలుగుదేశం అధికారానికి రావడానికి ఏ ప్రభుత్వోద్యోగులు దోహదమిచ్చారో, ఆ ఎన్. జి. వో. లే దాని పతనానికి కూడా కారకులవుతారు.

రాష్ట్ర ఎన్. జి. వో. సంఘాల ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ కేశవమూర్తి వెలిబుచ్చిన అభిప్రాయాలు ఈ సందర్భంలో ప్రభుత్వము, ప్రభుత్వపార్టీ గమనించదగి వున్నాయి:

"సమ్మె గాయాలు ఇప్పటిలో మానవు. గాయపడిన వుద్యోగులు ప్రభుత్వంతో ఎట్లా సహకరిస్తారు? విధులకు హాజరైనా వారి మనసులలో సమ్మెకాలం కలిగిన కష్టనష్టాలుమెదలుతూనే వుంటాయి.... ఎవరూ శాశ్వతం కాదు. ఈ వాస్తవాన్ని ముఖ్యమంత్రి గుర్తించి వుద్యోగుల రెండు ప్రధాన కోర్కెలపై పునరాలోచన చేయాలి.... రెచ్చిపోతున్న మనిషి ఆవేశాన్ని, కోపాన్ని ఎవరూ ఆపలేరు అంతిమ విజయం ఉద్యోగులదే. ముందున్నది మునుళ్ళకండగ"

కేశవమూర్తిగారిపై మాటలలో బెదిరింపు వున్నది నిజమే; అటువంటి బెదిరింపులు సమర్థనీయంకూడా కాదు. కాని ఎన్. జి. వో. ల మనోభావాలను, వైఖరిని కేశవమూర్తి ప్రకటన ప్రతిబింబింప చేస్తుందనే వాస్తవాన్ని చూడడానికి ప్రభుత్వం కళ్ళు మూసుకోకూడదు.

ఎన్. జి. వో. ల సమ్మెకు మేము ఎప్పుడూ అనుకూలురం కాదు. కార్మికులవలె చీటికి మాటికి వీరు వీధిలోపడటం, నిత్య పాలనను కుంటుపరచడం, ప్రజలను ఇబ్బందులపాల్జేయడం భావ్యం కాదు. ఎన్. జి. వో. లు తమ సమస్యలను సమ్మెలద్వారా కాక, ట్రిబ్యూనల్సు, కోర్టులద్వారా పరిష్కరించుకోవాలనే మాజీ గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్ సూచన సమంజసంగా, అనుసరణీయంగా వుంది అది ముస్ముందు ఆలోచించవలసిన విషయం. ప్రస్తుతానికి సమ్మె విఫలత అవమానంతో క్రుంగిపోతున్న ఎన్. జి. వో. లను మరీ క్షోభపెట్టకుండా, రెచ్చగొట్టకుండా ఇప్పటికి ఏ రాష్ట్రంలోను ఏ ప్రభుత్వమూ తిరస్కరించని కనీసమైన ఆ రెండు కోర్కెలను ప్రభుత్వం ఆమోదించడం; ప్రభుత్వోద్యోగులు తన సోదరులు సోదరీమణులని, తామంతా ఒక కుటుంబీకులమని ముఖ్యమంత్రి అన్న మాటల చిత్తశుద్ధిని రుజువుచేసుకోవడం; ప్రభుత్వము-వుద్యోగులమధ్య సుహృద్భావ వాతావరణం నెలకొనుటకు దోహదమీయుటం ధర్మం.

## జమీన్‌రైతు

1.1.1937

[1-1-1937 తేది సంచిక 12 పేజీలతోనే వెలువడింది. ఆయితే రిపబ్లిస్మార్కలక్ష సంగ్రహ సంపాదకం కాలేదు. అందులో పలుపేజీలు శిథిలమై పోయాయి. వెల్లూరు ముద్రణ వంటి శిథిల కారణం. వెంకటగిరి జమీందారుపై తమత్కారంగా రచించిన వ్యాసాలు, గేయాలుకూడా సగం సగమే వున్నాయి. అందువల్లే ఈ వారం 50 ఏళ్ళ క్రితం శీర్షికలో గాంధీమహాత్ముని ఉపన్యాసం లోని కొద్దిభాగం మాత్రం ఇస్తున్నాం.

50 ఏళ్ళనాడు జిల్లా రాజకీయాలను, జిల్లాలోని స్వాతంత్ర్య, జమీందారీ పోరాటాలను పలు మలుపులు త్రిప్పిన సంవత్సరం 1937. నాటి ఎన్నికలు జ. గి. వి. టిం వెంకటగిరి జమీందారులకు పుట్టగతులు లేకుండా పోయిందికూడా ఈ సంవత్సరమే. —సం॥ జ. రై.]

రాజప్రతినిధి ఎప్పుడు రాజీకి వస్తురు?

35 కోట్ల భారతీయులు ఒక్కొక్క [illegible]

### 50 ఏళ్ల క్రితం ఈవారం

నా శక్తిసామర్థ్యములను చాలమంది సందేహించుచున్నట్టున్నది. ఈముదుసలి ఏమిచేయగలడని వారనుకొనుచున్నారు గాబోలు. కొన్ని సంవత్సరముల క్రిందట నాకుండిన అంతశక్తి యిప్పుడేమియు తగ్గలేదని నిశ్చయంగా చెప్పగలను [illegible] పండిత జవహర్లాల్‌గారి పంక్తిగూడ నిడియే భారత స్వాతంత్ర్య పోరాటమున కవసరమగుచో పండితులుగూడ [illegible]

[illegible] యని ఆయన అడుగును. అప్పుడు మనమేమనెదము, "మీరు వెళ్ళిన వద్దనలేదు. భారతదేశము విశాలమైనదేశము మా పరతులకు మీరు అంగీకరించినచో మీరు ఈదేశములో వుండవచ్చును. ఇమిగ్రేషను శాసనమేమియు మా కవసరము లేదు" అని మనమనెదము ★

# వెంగళరావును విమర్శించే నైతిక హక్కు నల్లపరెడ్డికెక్కడుంది?

కాంగ్రెస్ వాదులను, వెంగళరావును వినరాని తిట్లు తిడుతూ రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే జాలి కలుగుతుంది. గురివింజకు తన నలుపు తెలియదన్న సామెత ఊరికే పుట్టలేదుకదా!

వెంగళరావుకు ఎబిసిడిలు తెలియవట. ఆయన మంత్రిగా పనికిరాడట. అదే వెంగళరావు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, కాంగ్రెస్‌లో చేరడానికి ఆయన చుట్టూ ఎన్నిసార్లు తిరిగింది, ఆయన్ను ఇంద్రుడు, చంద్రుడన్నంతగా కీర్తించింది మంత్రిగారు మరిచిపోయారేమో!

శ్రీనివాసులురెడ్డి రాజకీయమంతా అవకాశవాదమే. స్వతంత్రుడిగా గూడూరు ఓటర్లు గెలిపిస్తే, కాంగ్రెస్‌లో దూరిపోయారు; జైఆంధ్ర ఉద్యమంలో ప్రజల పుట్టిముంచి, ప్రభుత్వానికి గులాంగా మారారు; విజయ భాస్కరరెడ్డిగారు మంత్రిపదవి ఇవ్వలేదనే కక్షతోనే తెలుగుదేశంలో చేరారు. ఈ చరమదశలో తప్ప, తక్కిన జీవితమంతా కాంగ్రెస్‌లో గడిపిన ఆయనకు కాంగ్రెస్ వాదులు ద్రోహులు, గిత్తలు అని వ్యాఖ్యానించడానికి నోరెట్లా వచ్చింది? రేపు ఎన్టీఆర్ మంత్రిత్వం ఊడపెరికితే ఆయన




తెలుగుదేశాన్నికూడా ఇదేపరిభాషలో తిట్టడని నమ్మకముందా? నా దెందుభాస్కరరావు దగ్గరకు తన అన్నను ముందుగా పంపించి, పరిస్థితులు గమనించి త్రిశంకులకెదురయ్యేటప్పటికి వెనక్కు పిలిపించిన నల్లపరెడ్డివర్యులు ఇతరులపై రాళ్ళు వేసేటప్పుడు, తన గత చరిత్ర ఒకసారి గుర్తుకు తెచ్చుకోవడం మంచిది.

మల్లాం —ఎం నరహరి

### సబ్సిడీ ఎరువులు

రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ఎరువులు రైతులందరికీ దక్కడంలేదు. పాస్‌పుస్తకాలు వున్నవారికి మాత్రమే ఇస్తున్నారు. పాస్‌పుస్తకాలు చాలమందికి లేవు. లేనివారు ఆరుమాసాల క్రితమే పాస్ పుస్తకాలకు దరఖాస్తులు పెట్టుకొన్నారు. వారికి ఈనాటికీ పాస్ పుస్తకాలు అధికారులు ఇవ్వలేదు. పాస్ పుస్తకాలు వున్నవారికేకాక కొందరు అధికారులు సంతకాలు చేయనందున వారికీ సబ్సిడీ ఎరువులు అందలేదు. కొందరు అధికారుల నిర్లక్ష్య వైఖరితో ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను పొందలేక పోతున్నారు ఈ విషయంలో కలెక్టరు జోక్యం చేసుకొని గతంలో చెల్లించిన శిస్తు రసీదుల ఆధారంగా పేదరైతు లందరికీ సబ్సిడీ ఎరువులు అందేలా చూడాలి.

—ఎం. శ్రీనివాసులునాయుడు

పాతనాపురం ★

# మేరీమాత సేవకంటే పేదల ఆకలితీర్చడమే నిజమైనదైవసేవ!

ఓ విషువ్వ పాత్రికేయుడున్నాడు, ఎందరికో మూర్తిభవించినవాడు ఆతిథి సత్కారము చేయుటలో ఉదారుడుగా ఉండేవాడు. రాత్రి డిన్నర్ వేళలలో తన గృహద్వారం తెరచివుంచేవాడు. ఆకలి గొన్న ఏ బాటసారైన, ప్రవేశించి భోజనం చేయవచ్చు. విషువ్వ వారికి వడ్డనాన్నము చేసేవాడు.

అకస్మాత్తుగా ఒకనాటిరాత్రి ఆ విషువ్వ అతిథులు భోజనానికి కూర్చొనివుండగా, ఒక ముసలివాడు ఆకలిగొని, ద్వారంవద్ద నిలుచుండి "నేను రావచ్చునా" అని అడిగాడు, విషువ్వ, "ఆవేవలలేదు, ఆసీనుడవై భోంచెయ్యి" అన్నాడు. వెంటనే ఆగంతకుడు లేక తధాగతుడు భోంచేసి ఒల్లగ [illegible] తమలపాకు ఉద్యుక్తుడైనాడు. అప్పుడు విషువ్వ-

"ఆగు! దైవప్రార్థన చేసి, తో ఇగ నం మొదలెట్టు" అన్నాడు.

ఆగంతకుడు: "నన్ను మూడురోజులుగా ఆకలి పీడిస్తున్నది. దైవప్రార్థన కడుపాక చేయవచ్చు" అన్నాడు.

> ఎన్. ఎస్. కె.
> కాలక్షేపం!

అందుకు విషువ్వ: "దైవప్రార్థన చేయకపోతే నీకు ఇక్కడ చోటులేదు" అన్నారు. వెంటనే ఆగంతకుడు ఆపళ్ళెరాన్ని త్రోసివైచి, ఆ ఇంటిని వదలి వెళ్ళిపోయినాడు.

కొంతసేపటికి గాలి, ఉరుములు వస్తూ, మెరుపులు మెరసినాయి. గాలికి తలుపులు కొట్టుకున్నాయి. విషువ్వ ఈ విపరీత వాతావరణం చూసేందుకు వెలుపలికి వెళ్ళాడు. అప్పుడు ఆయన చెవిలో ఈ మాటలు విన్నాడు.

"నేను ఇంతవరకు క్షేమంతో వున్నాను నీవు కొంచెం, అతనితో ఓపికపట్టలేకపోయినావా?"

వెంటనే విషువ్వ ఆ ఆగంతకునికై వెతికాడు. అతడు అగుపడలేదు, ఆ వాతావరణంలో కలిసిపోయాడు.

క్షమ వహించుటకు చెలియలికట్ట లేదు సముద్రానికి వుండవచ్చు మానవ హృదయం పూర్తిగా క్షమాపూరితం కావాలి

[ఆంగ్లంలోని 'The Stranger' అనే కావ్యఖండికననుండి]

* * *

—కొరవ 8వ పేజీలో

# ఆర్టీసి టౌన్ బస్సు ఛార్జీలు తగ్గిస్తాడట మంత్రి!

జిల్లా క్లైటున ఘన గౌరవార్యుడు పి సి రెడ్డి, అధ్యక్షుడు గునపాటి బాబు రంగయ్య 23 తేది రవాణా మంత్రిని కలిసి ఆర్టీసి టౌన్ బస్ ఛార్జీలు తగ్గించమని కోరారు. ఈ బస్సులలో ఛార్జీలు ఎక్కువగా వున్నందువల్ల ఎక్కువమంది ప్రైవేటు బస్సులలోనే ఎక్కుతున్నారని, దానివల్ల ఆర్టీసికి నష్టం వస్తున్నదని, వెంటనే ఛార్జీలు తగ్గించాలని మంత్రికి నచ్చచెప్పారట. అందుకు మంత్రి వీరిని వెంత త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని సెలవిచ్చారట.

## ఎన్. ఎస్. ఎస్. శ్రమదానం

శ్రీ వేణుగోపాలస్వామి కాలేజి ఎన్. ఎస్. ఎస్ విద్యార్థులు ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ టి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల సోమశిల ప్రాజెక్టువద్ద శ్రమదాన శిబిరం నిర్వహించారు. అక్కడ 3 వేల యూకలిప్టస్ చెట్లను నాటారు. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారట ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సి రామిరెడ్డి, పి రామమూర్తి శిబిర నిర్వహణకు సహకరించారు.

## వి. ఆర్. కాలేజి ఎన్. యస్. యస్.

వి ఆర్. కాలేజికి చెందిన ఎన్. యస్. యస్. విద్యార్థులు 22 తేది

> నెల్లూరు
> సంగతులు

కాలేజి నుండి పడమరపేటవరకు రోడ్డును శుభ్రపరచారు. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డి. గోపాలకృష్ణమూర్తి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాదాపు 200 మంది విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

-కొరవ 8 వ పేజీలో

# అందం, అభివృద్ధి, అధునాతనత్వాలకు ప్రతీక-డెన్మార్క్

1986ను ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శాంతిసంవత్సరంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఓ అనుగుణమైన అంతర్జాతీయ శాంతి సభను అక్టోబరు 15 నుంచి 19 వరకు డెన్మార్క్ రాజధాని కోపెన్ హాగన్‌లో నిర్వహించారు.

సాధారణంగా అమెరికా ప్రభావం అధికంగా కల్గిన పశ్చిమ యూరప్‌దేశాలు ఇటువంటి సభలకు ఆతిథ్యం ఇవ్వవు. డెన్మార్క్ కూడా అమెరికాకు సన్నిహితమైనది; పైగా నాటో కూటమి సభ్యురాలు కూడా! అటువంటి పెట్టుబడిదారీ దేశంలో ఈ మహాసభలు జరగడం విశేషం. డెన్మార్క్ ప్రజలలో అత్యధికసంఖ్యాకులు శాంతి కాముకులు కావడమే దీనికి కారణమనవచ్చు వీరు అణుయుద్ధాలకు వ్యతిరేకులు. పైగా తమ దేశాన్ని అణ్వస్త్రరహితం చేయవలసి ఇక్కడి ప్రజలు లక్షల సంఖ్యలో పదేపదే ప్రదర్శనలు జరిపి తమ ప్రభుత్వంపై వత్తిడితెచ్చారు. ఫలితంగానే డెన్మార్క్ పార్లమెంట్ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నాటో అణ్వస్త్రాలను తమ దేశంలోకి తీసుకుపోవడాన్ని తిరస్కరించింది. ఈ శాంతికాముకతను అభిమానించి, ఆరాధించేవారందరూ, అన్ని వర్గాల ప్రజలు కలిసి ప్రపంచ శాంతి సభను కోపెన్ హాగన్‌లో జరిపారు.

చాలా ఖరీదైన నగరమిది. సాధారణ చెలిగేట్లు భరించగల్గిన స్థాయి హోటళ్ళ సంఖ్యకూడా చాలా తక్కువ. అందువల్ల కన్వెన్షన్ రేట్లకు అంగీకరించే హోటళ్లలో వసతికి అనుగుణంగా పరిమితమైన ప్రతినిధులనే ఆహ్వానించారు ప్రతిదేశానికి ఇంత అని కోటా నిర్ణయించి, ఇండియా నుంచి 100 కి మించకుండా ప్రతినిధులు రావాలని పరిమితి విధించారు. అయితే విమానం టిక్కెట్లేసరికి వచ్చిన వారి సంఖ్య దాదాపు 200. ప్రపంచం మొత్తం నుంచి 2468 మంది ప్రతినిధులు వచ్చారు అందరిలోకి మన సంఖ్యే ఎక్కువ భారత ప్రతినిధులందరూ 14 తేది ఉదయం ఢిల్లీ నుండి ఎయిర్ ఇండియా విమానంలో బయలుదేరి రోమ్ నగరంమీదుగా కోపెన్ హాగన్ చేరాం! అప్పుడక్కడ సమయం మధ్యాహ్నం 3 గంటలు.

విమానాశ్రయంలో మాకు అపూర్వమైన స్వాగతం లభించింది. కష్టమ్స్ ఇబ్బందులుకూడా పెట్టలేదు. ఆ సమయానికే బయట విపరీతమైన చలి. అందువల్ల బస్సుల్లోకూడా వేడిగాలి ప్రసరింపచేసి ప్రయాణీకులకు చలిబాధ తగ్గిస్తున్నారు.

సాయంత్రం 4 గంటలకల్లా మాకు "బెల్ ఎయిర్" అనే అధునాతన హోటల్‌లో వసతి కల్పించారు. నేను, సర్కార్ పేపర్‌మిల్స్ అధినేత శ్రీ దొడ్ల శేషారెడ్డి ఒకగదిలో వున్నాము; డాక్టర్ మధుసూదనశాస్త్రిగారు తమ సతీమణితో కలిసి వేరేగది తీసుకున్నారు.

డెన్మార్క్‌లో పాడిపంటలు, ముఖ్యంగా డైరీ పరిశ్రమ అత్యంత ప్రశంసనీయమైన అభివృద్ధి సాధించాయి. సహకార ఉద్యమానికి అనాది నుంచి ఇక్కడ విస్తృత ప్రచారం వుంది. ఇప్పుడు డెన్మార్క్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో అగ్రగామి.

వారి రాజధాని కోపెన్‌హాగన్ చూస్తే చాలు, అధునాతనత్వం, అభివృద్ధి మన కళ్ళకు కట్టినట్లు కన్పిస్తుంది. చాలా అందమైన నగరం ఇది అత్యంత పరిశుభ్రంగా వుంది, చూస్తేకాని ఆ పరిశుభ్రత అర్థంకాదు దాదాపు 16 లక్షల జనాభా కల్గిన ఈ అందమైన నగరాన్ని యూరప్ ఖండపు కిరీటంగా పిలుస్తారట.

> శ్రీ వి. అనంతరామయ్య

ఆ విషయంలో తగినట్లే యూరప్ నగరాలన్నింటికంటే జీవన వ్యయం అత్యధికమిక్కడ; రూపాయలతో ఆ ధరలు చెప్తే మన గుండెలదిరిపోతాయి. దానికి తగినట్లు ప్రజల సంపాదనకూడా ఎక్కువే! నగరవాసులు అందంగా, ఆరోగ్యంగా కన్పిస్తారు, అంత పొడుగూ కాదు, పొట్టీ కాదు.

స్త్రీ, పురుషులకిద్దా అనేది ఎక్కడా లేదు. వారిది స్వేచ్ఛాసమాజం. ఆర్థికంగానేకాదు, సామాజికంగాకూడా ఎవరిపైనా ఎటువంటి ఆంక్షలూలేవు. యువతీ యువకులు తమ యవ్వన సుఖాలను అత్యంత స్వేచ్ఛగా అనుభవిస్తున్నారు. పెండ్లిచేసుకోకుండానే బిడ్డలను కంటారు, పెంచుకుంటారు తర్వాతకూడా ఒకరిపై ఒకరికి ప్రేమనిలిస్తే, అప్పుడు చట్టరీత్యా పెండ్లి చేసుకుంటారు. అయితే ఈ విస్తృతస్వేచ్ఛ దేశప్రజలందరిలోనూ వుందని అనుకోవద్దు; ఈ స్వేచ్ఛను అనుభవించేవారూ వున్నారని మాత్రమే నా ఉద్దేశ్యం.

శాంతి సభలు 15 తేది ఉదయం 9 గంటలకు "బెల్లా సెంటర్"లో ప్రారంభమైనాయి. పంచల ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 10 ఎకరాల వైశాల్యంకలిగిన భవనాల సముదాయం ఇది. ఈ అధునాతన కట్టడాన్ని సాధారణంగా

-కొరవ 8వ పేజీలో

# ఛైర్మెన్ కుర్చీపై ఎందరికో కన్ను!

### గూడూరులో మున్సిపల్ ఎన్నికల కలకలం

# ఈ గ్రామాలకు బస్సు లింకరావా?

### జిల్లావార్తలు

### గూడూరు కాళిదాస కళానికేతన్

### విద్యానగర్ లో కళామందిర్

### ధ్వజ స్తంభానికి పచ్చరంగు!

ఈ పిలకాయల వ్రాతలు చూచి హడలిపోయాడట రెవిన్యూమంత్రి; లింగవరం అంగన్వాడి భవనంపై నిరసన నినాదాల దృశ్యం!

# రాజకీయకక్ష తీర్చుకోను పోలీస్‌ను వుసికొల్పాలా?

### లింగవరంపై మంత్రి కన్నెర్ర- ఐదుగురు సర్పంచ్‌ల రాజీనామా!

—కొరవ 10 వ పేజీలో

—కొరవ 12వ పేజీలో

# నెల్లూరు కబుర్లు

విశ్వకర్మకుడు

## రెవెన్యూ మంత్రి

రెవెన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి 6 తేది నుండి మరొకసారి జిల్లాపర్యటన జరుపుతున్నారు. ఈసారి శ్రీ కృష్ణ దసరాలైన [illegible], రావూరులలో కూడా పర్యటిస్తారట.

మంత్రిగా రెండుసార్లో మరికొద్దిగా [illegible] పోతున్నారు. భవిష్యత్తేమైనా కలలో కన్పడిందా, తో స్నేహం అరచేతిలో నే స్వర్గం చూపారా లేక అప్పుడేపనరు పెట్టే అలవాటేమైనా వుందా?

## షష్టిపూర్తులం

కోట మునసబు ఉద్యోగం మొదలు జిల్లాలో వివిధపదవులునిర్వహించి పంచాయతీ ఛేంబర్ పదవికి ఎదిగిన శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికి డిసెంబరు 24 తేదికి అరవై ఏళ్ళు నిండాయట. పత్రికల [illegible] ప్రకటనలు చదవడంకన్న షష్టిపూర్తి ఉత్సవం ఏదైనా జరిగిందేమో మాకు తెలియదు.

చంద్రశేఖరరెడ్డిగారి కీర్తికి రెండు వైపులా పదును వుంటుంది; అట్లనే ఆయన అభిమానకోటి అరవై పెట్టినప్పుడు, పూర్తిఅయినప్పుడు రెండుసార్లు అభినందనలో ముంచారు. అటువంటి [illegible] చేసుకలు చేయడానికి ఎవరైనా పదిమంది అభిమానులను పంపారింపి పెట్టుకోవడం మేలనిపిస్తుంది! ఎ.సి. షష్టిపూర్తి భవనం అన్నారే; ఇంతకూ అది పూర్తియిందా?

పార్లమెంటు సభ్యుడు శ్రీ వెంకట పాపిరెడ్డిగారికి జనవరి 5 తేది అరవై ఏళ్ళు నిండుతాయట.

పేద ప్రాంతంలో వైద్యవృత్తి వాలకాలలో, వ్యక్తిత్వంలో మార్పులేని మన పి. శ్రీ పాపిరెడ్డి ఎందువల్లనైతే శాసనసభలో దీనిని మరి అంటారో మరేమంటారోగాని, పాపిరెడ్డిగారి అదృష్టం. జీవితమంతా కాంగ్రెస్ పార్టీకృషిపార్టీకు చెందినా, ఎప్పుడూ శాసనసభ పార్లమెంటు పదవుల్లో కొనసాగటం! అటువంటి అవకాశం చాల అరుదుగా ఏ కొద్దిమందికోగాని లభించదు.

అరవై పూర్తిచేసిన జర్నలిస్ట్ కి మా తెలుగు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఆయురారోగ్య పదవీభాగ్యాలతో శతాయుష్మాన్ భవ!

## పి. వి. కి విందు

కేంద్ర మానవ వనరులు, ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు మొన్న మద్రాసులో పెళ్ళకూరు రామచంద్రారెడ్డి తనయుడు శ్రీ ప్రభాకర రెడ్డి విందు ఇచ్చారు.

## చక్కెర ఫ్యాక్టరీ

23 తేదీ క్రషింగ్ ప్రారంభమైంది; జనవరి 1 తేదీ వరకు ఏడువేల టన్నులు మాత్రం ఆడించగలిగారట; ఈ సీజను మొత్తం 1,40,000 టన్నులు ఆడాలట; ఏప్రెల్ ఆఖరుకు దీన్ని పూర్తి చేసి, వెంటనే రెండవ సీజను క్రషింగ్ మొదలుపెట్టాలని ఫ్యాక్టరీ అధికార్ల [illegible]ప్రాయం. రెండు సీజన్లకు కలిసి మొత్తం 7200 ఎకరాలలో చెరకు సాగు వున్నదట

కలెక్టరుగారు చెరకు రైతు ప్రతినిధులతో ఏర్పాటుచేసిన సంఘం చాలా యుక్తియుక్తంగా, సమర్థంగా పనిచేస్తున్నదట. ముఖ్యమంత్రి, సహకార చక్కెర ఫ్యాక్టరీలను రైతులకప్పగిస్తానని ఎప్పటి నుండో మాటలతో పూరిస్తున్న ఏర్పాటును కలెక్టర్ జన్నత్ హుసేన్ ముందే చేసి చూపించారు!

## విద్యుత్ సరఫరా వేపుకతింటూంది!

నెల్లూరు టవునంతా ఇట్లనే వుందో లేక మేమువేసుకున్న పాటమో తెలియదుగాని, విద్యుత్ సరఫరా 'జమీందారు'ను వేపుకతింటున్నది. ఒక్కరోజు గాదు, ఒక్కవారంగాదు; నెలలకొద్దీ ఇదే బాధ! అసిస్టెంటు ఇంజనీరు మొదలు సూపరింటెండెంటు ఇంజనీరు వరకు మేము మొర పెట్టుకొనని విద్యుదాధికారి లేరు. వారూ నిర్లక్ష్యం చేయడంలేదు, చెవిని పెట్టడంలేదు; కాని పరిస్థితిలో మాత్రం మార్పులేదు!

ఈ వారంలో సోమవారం నుండి ప్రత్యేకంగా గమనిస్తున్నాము: రోజుకో పదిసార్లయినా పోయి, వస్తున్నది. ఇక పనిచేసుకునేదెట్లా, పత్రిక సకాలంలో పూర్తయ్యేదెట్లా? సకాలంలో కాకుంటే నష్టం ఎంత?

ట్రాన్స్‌ఫార్మర్ లో లోడ్ ఎక్కువగా వున్నట్లుంది; ప్రతిగంటకూ ఫ్యూజు పోతుంది; ఈ లోపాన్ని సరిచేయలేక మమ్మల్ని వేపుక తింటున్నది ఇంత పెద్ద విద్యుత్ శాఖ! టవునులోనే ఇంత ఇబ్బంది లేనితనంగావుంటే పల్లెల పరిస్థితి ఇంకెట్లావుందో వూహించండి!

## ఎరువుల పంపకంలో నత్తనడక!

నల్పిడి ఎరువుల పంపకం మరీ నత్తనడకగావుంది; ఒక్కొక్కవూరుకు మూడురోజులు నాలుగురోజులు పడితే పూర్తి అయ్యేసరికి కోతలువస్తాయి; ఎరువులు లక్షణంగా బజారులో విక్రయించుకొని అధికలాభం పొందవచ్చు!!

అంతకుముందునరే సమ్మె: 29 తేది నుంచి విరమించబడి వుద్యోగులందరూ పనుల్లో చేరారుగదా, పంపకానికి సిబ్బందిని అధికంచేసి త్వరత్వరగా ఎందుకు పూర్తిచేయకూడదు?

—కొరవ 7 వ పేజీలో

# ఫోటోలవల్ల వేలాది ఓట్లు గోవిందా?

మునిసిపల్ ఓటర్లందరికీ విధిగా ఫోటోలతోనిన గుర్తింపు కార్డులుండాలన్న నిబంధన అమలులోకి వచ్చింది. జనవరి 15 తేదీ లోగా ఓటర్లందరూ తమ ఫోటోలు మునిసిపల్ ఆఫీసుకు చేర్చాలి. ఓటర్లు తమంతటతాము గాని, లేక ఫోటోగ్రాఫర్ల యూనియన్ సభ్యులద్వారాగాని ఫోటోలు ఇవ్వవచ్చునట. దీనికోసం ప్రత్యేకంగా అక్కడక్కడా ఫోటోస్వీకరణ కేంద్రాలూ తెరిచారు. ఫోటోలు ఇవ్వకుంటే ఓట్లు లేనట్లే!

నెల్లూరు మునిసిపాలిటీలో దాదాపు లక్ష 80 వేల మంది ఓటర్లున్నారట. అందులో సగభాగం స్త్రీలు. ఇంతమంది 15 రోజుల వ్యవధిలో వల ఫోటోలు తీయించుకొని, అధికారులకు చేర్చడం జరిగేపనా? మన ఓటర్లలో అధికసంఖ్యాకులు, ముఖ్యంగా స్త్రీలు, మధ్యతరగతి కుటుంబీకులు, పోలింగురోజు బూతులకు పోయి ఓట్లేయడానికే బద్ధకిస్తారు. ఉద్యోగస్తులు ఎక్కువ నివశించే కాలనీల్లో 20 శాతం పోలింగ జరగని సందర్భాలు కూడా వున్నాయి. ఓటేయడానికే ఓపిక లేని ఈ వర్గాల వాళ్ళు, ఓటుకోసం ఇంత శ్రమ తీసుకుంటారా అన్నది సందేహమే!

మునిసిపల్ అధికార్లు ఫోటోలు విషయమై కరపత్రాలు పంచి పెడుతు కదుపుతున్నారు. కొందరు వార్డుస్థాయి రాజకీయవాదులు మాత్రం ఇల్లిల్లు తిరిగి, వాళ్ళ గడ్డాలు పట్టుకొని బ్రతిమలాడి ఫోటోలు తీయిస్తున్నారు. ఇవి రెండూ ఫలించని ఓట్ల సంఖ్య వేలల్లోనే వుంటుందని అంచనా. ఇంతమంది ఒక్కసారి ఓటు హక్కు కోల్పోతే, ఇక ఆ ఎన్నిక ఎంత ప్రజాస్వామ్యయుతంగా జరుగుతాయో ఆలోచించండి!

దొంగఓట్ల నివారణకు ఇది ఉచితమైన మార్గమే గాని అందుకు తగిన కాలవ్యవధి ఇవ్వకుండా, ఓటర్లందరూ స్వల్పవ్యవధిలోగానో, విధిగానో ఈ మార్గం అనుసరించడానికి సమగ్రమైన వ్యవస్థ రూపకల్పన జరగకుండా ఇటువంటి ప్రయోగాలుచేస్తే ఫలితం శూన్యం. అధికారులు వాస్తవ పరిస్థితులు ప్రభుత్వానికి వివరించి, ఈ ఎన్నికలవరకు ఈ పద్ధతి మానివేయడం మంచిది.

* * *

మునిసిపల్ వార్డుల పునర్విభజిస్తూ కమిషనరు పంపిన ప్రతిపాదనలను మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరు ఆమోదించారట; ఇప్పుడు ప్రతిపాదన ప్రభుత్వానికి పోయింది. అక్కడరూపా దన్నుకుపడితే, అవి ఖరారౌతాయి.

నెల్లూరునుంచి వచ్చిన ప్రతిపాదనలో బాలాజీనగర్ ప్రాంతంలో ఒకవార్డు రిజర్వేషను మాత్రం డి ఎం ఎ మార్పు చేశారట. తక్కినదంతా యథాతథమే!

## నెల్లూరు ముచ్చట్లు

( 6వ పేజి కొరవ )

ఎరువుల పంపకంలో నాణ్యాత్మిన పైరుల ప్రాధాన్యత దృష్ట్యా [illegible] పోయేసి; నర్సిరీ పంపకానికి సార్థకత వుంటేది; కాని [illegible] ముందు వుంచేస్తున్నారు. ఈ అన్యాయాన్ని, అక్రమాన్ని [illegible] ప్రాయుదం, [illegible].

నర్సిరీ ఎరువుల సద్వినియోగం కంటే దుర్వినియోగమే ఎక్కువగా అనిపిస్తున్నది. అంటే అవసరమైనవాళ్ళకంటే అనవసరమైన వాళ్ళకు ముందుగా, కావలసినంతగా ముట్టుతున్నట్టుగూడా వుంది. ఒక వ్యవసాయాధికారి వేరేవాళ్ళ పని చెప్తూ, బస్తా రూ. 75ల వంతున ఒకటారి లేదు యూరియా వుంది. తీసుకుంటావా అని ఒక రైతునడిగారట; ఈ బాగోతమేమిటో ఏమైందీ తెలియదు. ఈ విషయాన్ని విశ్వసనీయుడైన ఒక వ్యక్తి మాకు చెప్పారు. ఈ విధంగా ఎన్నివేల బస్తాల దుర్వినియోగమయ్యాయో ఎవరు చెప్పగలరు ?

దుర్వినియోగం సంగతి పోనీ ఒకే: ఇకపైనైనా తక్షణంగా పంపకం పూర్తి అయ్యేటట్లు చూడండి!

### ఆర్టీసి ఆఫీసు

నెల్లూరులో కొత్తగా ఆర్టీసి డివిజనల్ ఆఫీసు తెరిచారు. నెల్లూరు, గూడూరు, కావలి, ఆత్మకూరు, రాపూరు డిపోలను కలిపి కొత్తగా ఏర్పడిన ఈ డివిజనుకు శ్రీ జయశంకరప్రసాద్ అధికారిగా నియమితులైనారు. ఆర్టీసి రీజనల్ మేనేజర్ శ్రీ మల్లన్న ఈ సంగతి చెప్పారు.

### సంస్కారహీనమైన సినిమా హాళ్ళు

సినిమాహాళ్ళలో ఉద్యోగస్థుల ఎంపిక కరకుదనం, మొరటుతనం, సంస్కార రాహిత్యం ప్రథమ అర్హతలుగా భావిస్తున్నారా యజమానులు అనిపిస్తుంది. ప్రేక్షకుల పట్ల వీరెంత అనాగరికంగా, అసభ్యంగా ప్రవర్తిస్తారో మొన్న మారుతి థియేటర్‌లో మాకే అనుభవమైంది. కనీసం తాము చేసింది తప్పన్న తలంపు ఆవంతైనా వారిలో కల్గడంలేదు. [illegible] రెడ్డిగారూ, సినిమాహాళ్ళలో [illegible] ?

### హంతకులు దొరికారు

[illegible] హత్య కేసులో నిందితులు ముగ్గురూ దొరికారు. వీరందరూ ఒంగోలు వాసులట. [illegible] సి.ఐ.డి. [illegible] స్పెషల్ సి.ఐ. శ్రీ [illegible] కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### నీటిమట్టం

| | |
|---|---|
| కలిగిరి రిజర్వాయర్ | 14.9 అ. |
| సర్వేపల్లి రిజర్వాయరు | 8.3 అ. |
| నెల్లూరు చెరువు | 16.4 అ. |

సోమశిల రిజర్వాయరులో నిల్వ వుండిన 4 టి.ఎం.సి. నీటిని 31 తేదినుండి క్రిందికి వదలుతున్నారు.

### నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకులు (9872) | 1750-00 |
| సన్నాలు | 1600-00 |
| ఐ.ఆర్ 20 | 1650-00 |

### మొదటిపేజి కొరవ

గెలుగుతారన్న విషయంపై తెలుగుదేశం భవిష్యత్తు ఆధారపడి వుంటుంది.

వెంగళరావు తత్వం ఎలాంటిదంటే, బలహీనమైన శత్రువును ఒక్కక్షణం కూడా ఉపేక్షించకుండా కొట్టిపారేసే అలవాటు ఆయనది. మండల ఎన్నికలలో రామారావు బలహీనంగా వున్నాడని తెలిసే వెంగళరావు ఆయనను ముప్పతిప్పలు పెట్టడం తథ్యం! అందువల్ల రామారావు సర్వశక్తులు ఒడ్డి ఎన్నికలలో పోరాడవలసివుంటుంది. అసలే రామారావుకు శత్రువుల కొరవలేదు. ఎన్నోవర్గాలను ఆయన శత్రువులను చేసుకున్నారు. [illegible]

రాబోయే ఎన్నికలలో రామారావుపై ఎన్. జి. ఓ. ల కక్ష వెంగళరావుకు [illegible]. ఎన్. జి. ఓ. ల సమ్మె తనకు అనుకూలంగా పరిష్కారం అయిందని రామారావు భావించడానికి వీలులేదు. ఒక నిర్ణయం తీసుకొని, దానిపై గట్టిగా నిలబడగలిగిన మొనగాడన్న అభిప్రాయం ఒకటి రామారావుపట్ల ప్రజలకు దీనివల్ల కలిగినా, సంఘటిత రంగానికి చెందిన [illegible] మంది ఉద్యోగులలో అత్యధికభాగం ప్రదర్శించే ప్రతీకార వైఖరిలో ఆయన రాజ్యం చేయవలసి వుంటుంది.

అందువల్ల సమ్మెసమస్య ఇంతటితో ముగిసిందని రామారావు భావించరాదు. [illegible] 1987 లో [illegible] ★

# తూతూమంత్రాలపై ఆధారపడితే కాంగ్రెస్‌కు పరాభవమే!

ప్రచారం కరపత్రాల ద్వారా కాదు, ప్రజల్లోకి చొచ్చుకుపోయే విధంగా చేయాలి; ప్రతి ఒక్కరికీ చేరాలి: అందులోని విషయాలు నిజమేనన్న నమ్మకం ఏర్పడే విధంగా ప్రజల్లో కల్పించాలి. దీనికి హైదరాబాదులో, ప్రతి జిల్లా కేంద్రంలో, కాంగ్రెస్ కార్యాలయాల్లో ఒక 'ప్రచార సెల్' వుండాలి; విషయం సేకరించి, ఎప్పటికప్పుడు కరపత్రాల ద్వారా, పత్రికల ద్వారా ప్రజలలోకి పోవాలి.

అటువంటి శాస్త్రీయమైన ప్రచారపద్ధతి లేకుండా, తూతూ మంత్రాలతో తెలుగుదేశాన్ని దెబ్బతీయగలమనుకుంటే, రామారావును గద్దె దించగలమనుకుంటే పటిష్ట

వెంగళరావు
(2వ పేజీ తరువాయి)

మైన పనిచేసే పార్టీ వ్యవస్థ లేకుండా పరాభవం తప్ప ఫలితం మాత్రం వుండదు. అటువంటి పార్టీవ్యవస్థ కాంగ్రెస్‌కు ఏది? నాయకులు ప్రజలకు దూరమయ్యారు. జిల్లాల్లో పార్టీ ప్రజల్లో ఎక్కడపోతున్నది? ఏమి జరుగుతున్నది? ఈ విషయంలో వెంగళరావుగారు వాస్తవదృష్టితో తటస్థమైన ధర్మాలు ఏమిచేస్తున్నారు? ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడైన తర్వాత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను నామినేట్ చేయడానికి, వెంగళరావుగారు మళ్ళీ జిల్లాల్లో రాలేకపోయారు: మండల ఎన్నికలు "సైడ్‌వెల్" కొట్టిన తర్వాత ఇప్పుడు రెండవ పర్యటనను ప్రారంభించారు. ఆయన పర్యటించలేకపోవడంకాదు ముఖ్యం: ఆయన నియమించిన జిల్లా కాంగ్రెస్ సంఘం ఏది పనిచేసేది కాకపోవడమే విచారకరమైన విషయం. ఎన్నికలు సమీపించిన ఈ సమయంలో జిల్లాల్లో, ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో కాంగ్రెస్ పరిస్థితి ఎట్లా వుందంటే చీకట్లో తడుముకొంటున్నట్టుగా వుంది.

గతనెల 8 తేది కాబోలు జిల్లాలోని ముఖ్యులైన కాంగ్రెస్ వారలను హైదరాబాదుకు పిలిపించుకొని కాంగ్రెస్ పరిస్థితిని గూర్చి చర్చించి, తాను స్వయంగా నెల్లూరువచ్చి ఏదో చేస్తానన్నారట వెంగళరావుగారు. నెలరోజులు గడుస్తున్నా తాను రాలేదు; ఏమీ జరగలేదు. ఈలోగా ఇక్కడ కొత్త పరిణామం ఏర్పడింది. ఈ పరిణామం కాంగ్రెస్ ఐక్య

తకే, విచ్ఛిన్నతకే దారితీస్తుందని, ఇప్పటివరకు వైరి వర్గంలో వుండిన అనం సంజీవరెడ్డి హఠాత్తుగా రంగంలోకి ప్రవేశించారు: వ్యతిరేకులు వ్యతిరేకంగా మాట్లాడుతున్నా, అధిష్ఠాన వర్గం మాత్రం "నేను, ఢిగినాను" అన్నట్టుగా వ్యవహరించారు. కె. వి. సుబ్బారెడ్డికి, సంజీవరెడ్డికి ఎవ్వరూ పడరు; కాని జనార్దనరెడ్డికి 'జిరకింపు'గా ఆయనతో చేతులు కలిపారు. వీరి ఈ స్నేహం శాశ్వతమా, తాత్కాలికమా అనేది కాలమే నిర్ణయించాలనుకోండి! సంజీవరెడ్డిగారి మెదడులో ఆకస్మాత్తుగా పురుగుదొలిచి బయటకు రావడానికి కారణమేమిటి?

8 తేది హైదరాబాదు సమావేశానికి సంజీవరెడ్డిగారికి పిలుపు రాలేదట. దాంతో ఆయన రెచ్చిపోయి వెంగళరావుకు వ్యతిరేకంగా చిందులు తొక్కుతున్నారు. కారణం అదికాదు; కె. వి. సుబ్బారెడ్డి మళ్ళీ జనార్దనరెడ్డితో ఎక్కడ సర్దుకుంటారోనని అనుమానంతో, ఆ తన్ని గూడూరుకు రానీయడు అంటారు; అదీగాదు. వెంగళరావుకు జనార్దనరెడ్డి సన్నిహితముతున్నాడేమో నన్న తన ఇంటిలో జిల్లాకు సంబంధించి కాంగ్రెస్‌లో జనార్దనరెడ్డి పలుకుబడికి, ప్రభావానికి అడ్డుకట్ట వేయడానికి సంజీవరెడ్డి కార్యశీల రాజకీయాలలోకి ఇంత ఆకస్మాత్తుగా ప్రవేశించారనేది మూడవ వూహ. అన్ని వూహల వెనుక ఒకటేధ్యేయం- జనార్దనరెడ్డికి వ్యతిరేకతన్నిర్పాటు చేయడం! వెంగళరావు తనకు వ్యతిరేకి అని తెలుసుకున్న తర్వాత సంజీవరెడ్డి తామూ ఒక వర్గానికి నాయకుడననిపించుకో వాలనే కృతనిశ్చయానికి వచ్చారని అంటారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నియామక సమయంలో కొత్తగా ఆవిర్భవించిన కాననదట్టుల నాయకత్వపు సూత్రాన్ని పునరుద్ధరించుకుని గతవారంలో ఒక ప్రయత్నం జరిగినట్లు తెలిసింది. జిల్లాలోని నాయకులు తదితరుల మధ్య ఐక్యతను సాధించి, మండల ఎన్నికలకు సారధ్యం వహించే బాధ్యతను ఈ ఎం. ఎల్. ఎ.ల సంఘం స్వీకరిస్తుందట. దీనికి తాను నాయకత్వం వహించి మండల ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా తాను విజృంభించాలనేది సంజీవరెడ్డిగారి అంతరంగికోద్దేశ్యమంటారు, కాని నలుగురు ఎం. ఎల్. ఎ. లకు తమపై సంజీవరెడ్డిగారికన్నా నాయకత్వం వహించే ఒక ఎం. ఎల్. ఎ. కి ఆయన వైఖరి అంత సంతృప్తి కల్గించినట్టులేదు. ఆయన ఏ విధంగా పుంజుకొన్నా పదవు తప్పుడికి రాదు అంతవట్టదు! తక్కినవారు ఒకటిగానే వున్నట్లున్నారు.

ప్రస్తుతం సంజీవరెడ్డిగారి వ్యూహం అంతవరకు మండల కాంగ్రెస్ సమావేశాలు జరగని మండలాలలో కాంగ్రెస్ సమావేశాలు జరిపి, కాంగ్రెస్ వాదులను ఎన్నికలకు సమాయత్తం చేయడంకాదు! జనార్దనరెడ్డి ఈపాటికే తిరిగిన దక్షిణ మండలాలలో తూటుగొట్టడమే ఆయన అంతరంగికోద్దేశ్యంగా వుంది. నిరాధారంగా చెప్తున్న మాటకాదిది. సంజీవరెడ్డిగారు వెల్లడించిన పథకాన్ని గూర్చి వింటుంటే కాంగ్రెస్‌ను బలపరచడానికి, పునరంకితం కాదు ఆయన తిరుగు కార్యక్రమాలు కాదు: కాంగ్రెస్ ప్రసన్నమైనా ప్రజల స్వప్రతిపక్షమనుండి, కాంగ్రెస్ వాదుల అనుబంధంనుండి కనుమరుగై తను నాయకత్వాన్ని పునరుద్ధరించుకో దానికి చేస్తున్న విఫల ప్రయత్నమేనని పరిశీలకుల అభిప్రాయం. ఎవరైనా వారపోయిన ఆయన పలుకుబడితే తమకు కాంగ్రెస్‌కు అపకారం చేసినవారవుతారని ఎం. ఎల్. ఎ. ల గ్రూపుకు చెందిన ఒకరు వ్యాఖ్యానించారు. సంజీవరెడ్డిగారి రాజకీయాలు ఈనాటివికి, సరిపడేవికావు, చెల్లేవికావు ఏ కొద్ది ప్రాంతంలో తప్ప ఆయన్ను జిల్లా ప్రజలు మరచిపోయారు కూడా. ఆ వాస్తవాన్ని ఆయన గ్రహించి వ్యవహరించ గలిగితే బాగుంటుంది.

వెంగళరావుగారు తాను మొదట చారపాటు చేశాననే అభిప్రాయానికి వచ్చారు. ఇప్పటికైనా కాలాన్ని వ్యర్థం చేసి, అస్తవ్యస్తంగావున్న పరిస్థితులను వెంటనే సరిదిద్ది జిల్లాలోని కాంగ్రెస్‌వాదులు ఏకోన్ముఖంగా నడిచే ఏర్పాటు చేయకుంటే రేపు ఎన్నికలలో కాంగ్రెస్‌కు అవమానం తప్పదు! ★

# నెల్లూరు సంగతులు

(4వ పేజీ తరువాయి)

### సన్మానసభ

వేదసంస్కృత కాలేజి లెక్చరర్ డాక్టర్ ఉగాలి నరసింహశాస్త్రికి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పిహెచ్‌డి ప్రదానం చేసిన సందర్భంగా కాలేజి విద్యార్థి సంఘం 17 తేది సన్మానసభ జరిపింది. సభకు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె యస్. రామానుజాచార్యులు అధ్యక్షత వహించారు, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ శ్రీ కె. వెంకటశివయ్య ఆముక్తమాల్యద కవితావైశిష్ట్యాన్ని గురించి మాట్లాడారు. తర్వాత ఆయన విద్యార్థి సంఘం తరఫున శాస్త్రిగారిని సన్మానించారు. సన్మానగ్రహీత పిటుపాటి చిదంబరశాస్త్రి అవధాన విన్యాసంపై మాట్లాడారు. విద్యార్థి సంఘ అధ్యక్షుడు ఎల్. శ్రీనివాసులు వందనాలు చెప్పారు.

### ధర్మకర్తల సభ

జిల్లా దేవాలయ ధర్మకర్తల సభ 29 తేది శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరిగింది. సభను జిల్లా ధర్మకర్తల సంఘ అధ్యక్షుడు శ్రీ దేవిరెడ్డి కోదండరామరెడ్డి అధ్యక్షించారు. దేవాలయ భూములను కౌలుదారీ చట్టంనుండి మినహాయించాలని, చట్టా కొంత య్య కమిషన్ నివేదికవల్ల వైదికధర్మం చిన్నాభిన్నమవుతున్నదని, ఆయన అన్నారు. మాజీ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి కౌలుదారీ చట్టంవల్ల దేవస్థానాలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు.

రాష్ట్ర ధర్మకర్తల సంఘ అధ్యక్షుడు శ్రీ పెమ్మరాజు బాపిరాజు, ప్రధానకార్యదర్శి పూట్ల సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ధర్మకర్తల సంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఆనం చంద్రశేఖరరెడ్డి తదితరులు మాట్లాడారు.

## ఎన్. ఎస్. కె.

(4వ పేజీ తరువాయి)

### చేయవలసిన ధర్మం ఏమిటి?

ఒక బిషప్పు ప్రతిదినం రాత్రి 8 గం. తన చర్చి ఆవరణంలోకి వచ్చిన వారికి రొట్టెలు పంచిపెట్టేవారు ఇట్లా మానవ సేవ చేసేవారు.

ఒకనాడు తన గదిలో ప్రార్థిస్తూ వుండగా, రాత్రి 8 గం. కాలేదు తన ఎదురుగా దైవకన్య మేరీదర్శనమిచ్చింది. ఆ దృశ్యాన్ని చూస్తూ వున్నారు 8 గం. పేదలకు రొట్టెలు పంచిపెట్టే వేళయిందని గంట వినబడింది.

బిషప్పు సందిగ్ధంలో పడ్డారు. దైవ దృశ్యాన్ని వదలి వెలుపలికిపోయి తన దైనందికపనిని నిర్వర్తించవలెనా? అని. ఒక్కక్షణంలో తీర్మానం చేసుకొన్నారు. వెలుపలికిపోయి పేదలందరికి రొట్టెలు నిదానంగా పంచిపెట్టారు. అందరికి రొట్టెలు ఇచ్చినతర్వాత, తన గదిలోకి వెళ్ళారు. ఆ "మేరీమాత" అక్కడేవుంది, బిషప్పు ఆశ్చర్యంగా ఆ దృశ్యాన్ని చూస్తూవుండగా ఆమె ఇట్లా పలికింది:-

"నన్నే నీవు చూస్తూ, నీ దైనందిక కార్యం చేయకపోయిన, నేను అదృశ్యమై పోయివుందును" మానవసేవే, దైవసేవ. ఆర్తజనులకే దైవసాక్షాత్కారం.

[ఆంగ్లంలోని ఒక ఖండకావ్యం ఆధారంగా]

-ఎన్. ఎస్. కె.

### డెన్మార్క్

(4వ పేజీ తరువాయి)

పారిశ్రామిక ప్రదర్శనలకు వాడుతారట. ఇందులోనే హోటళ్ళు, సినిమా హాళ్ళు తదితరాలన్నీ వున్నాయి.

సభలో, నేను, మధునూదనశాస్త్రిగారు కూడా మాట్లాడాము, ఒక విశేషమేమిటంటే సభలకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులందరూ తెలుగు సంస్కృతి, సాంప్రదాయానుసారం వస్త్రధారణ కాకుండా, చాలా మర్యాదగా ప్రవర్తించి అందరి మన్ననలందుకున్నారు.

అణుఆయుధ పాటవ పరీక్షలు ఆపడం నక్షత్ర యుద్ధాలను నివారించడం కోసం ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని పెంపొందించడానికి మహాసభ చాలా ప్రశంసనీయమైన కృషి చేసింది.

మహాసభల తర్వాత మేము సోవియట్ పర్యటనకు వెళ్ళాము అక్కడ మాస్కో, లెనిన్‌గ్రాడ్, టాలిన్ నగరాలు సందర్శించాము. ★

## పినాకినీతీరం

(2వ పేజీ తరువాయి)

ప్రోగ్రెసివ్ యూనియన్ కు ప్రస్తుతం వున్న విలువ కట్టలేని ఆస్తి దాని కార్యదర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకరెడ్డి. సేవ తప్ప స్వార్థం ఎరుగని ఆదర్శనంతుడు; సాహిత్యపిపాసకుడు ఆయన కళా తనకాలాన్ని సేవలను ఇతరత్రా కాకుండా ఈ గ్రంథాలయము-పఠనాలయము అభివృద్ధికిగూడా వుపయోగించడం బాగుంటదా?

### రైతు ఆవేదనకు

### అద్దంపట్టే మాటలు

విద్యాధికుడైన ఒక యువకర్షకుని నోటిలోని ఈ క్రింది నాలుగు వాక్యాలు నన్ను ఆకర్షించాయి. రైతు ఆవేదనకు అద్దంపట్టే మాటలివి. అతని ఆవేదనాపూరిత వాక్యాలను దిగువ పురహరిస్తున్నాను—

"ఉద్యోగం వదలి వ్యవసాయాన్ని ఎన్నుకున్నా, ఆ నేలతల్లి కర్మకంగా నా జీవితాన్ని నేల వ్రాసినా భయపడి పారిపోలేదు. ఆనేలతల్లినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నా, చెరకు వేయడం ప్రారంభించింది మొదలు ఏదో ఒక మొదలైంది. ఆ చెరకు పంట నా జీవితంలో ఓ చిరుదివ్వెలాగా కనబడుతున్నది జీవితం సాగిపోతున్నది ఓటమి వైపో గెలుపు వైపో తెలియదు"

భూదేవిని నమ్మకున్నవాడు చెడిపోడు అనేది కాలదోషం పట్టినమాట. ఇక కొద్ది సంవత్సరాలలో పల్లెలో పాత రైతంటూ మిగలరు!

NSK

# కోట్లు పెట్టుబడి పెట్టి తీసిన చిత్రాలు చతికిలబడ్డాయి- కథాబలం వున్న చిన్న చిత్రాలే మన్నన పొందాయి!

1986 లో డబ్బింగ్ చిత్రాలతోసహా మొత్తం 166 తెలుగు చిత్రాలు విడుదల అయ్యాయి. సెన్సారు కాబడిన 14 చిత్రాలు విడుదలయ్యాయి. 86 లో విడుదలయిన మొత్తం చిత్రాలు 181. ఇది భారతదేశ చలనచిత్ర రంగంలోనే కనీవినీ ఎరుగని రికార్డు. కనీసం ఈ రికార్డు ను కూడా నిలుపుకోలేకపోయింది 86.

ఇక విజయవంతమైన చిత్రాల విష యానికొస్తే 86 లో గొప్ప చిత్రం కె. విశ్వనాథ్ దర్శకత్వం వహించిన 'స్వాతిముత్యం'. ఈ చిత్రం ఎన్నో బహుమతులనుపొందడమేగాక 'ఆస్కార్' అవార్డుకు ఎంపిక కావడం విశేషం. తర్వాత శ్రావణసంధ్య, ముద్దులకృష్ణయ్య, విక్రమ్ ఇలా ప్రేక్షకుల మీద తెర్కపెట్టి వచ్చి 86 లో విజయవంతమైనచిత్రాలు. మొత్తం విడుదలైన చిత్రాలలో పాతిక భాగంకూడా విజయవంతం కాలేదంటే అతిశయోక్తికాదు. ఆశ్చర్యపడాల్సిన విషయమే మరి! ఇక పోతే మిగిలిన చిత్రాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. ముష్ఫాతిక చిత్రాలు వారం తిరగక ముందే జన్మస్థానం చేరాయి.

కోట్ల పెట్టుబడితో, భారీ తారాగణంతో నిర్మించబడిన సింహాసనం, వేట చిత్రాలు అపజయాలుపాలవడంతో నిర్మాతలు ఒక గుణపాఠం నేర్చుకున్నారు. లో బడ్జెట్ తో నిర్మించబడిన కాంట్రాక్ట రం, ఆడపడుచు తలంబ్రాలు, లేడీస్ టైలర్ లాంటి చిత్రాలు కేవలం కథాబలం వల్లనే విజయవంతం కావటం విశేషం! దీనితో కొందరు నిర్మాతలు చిన్నబడ్జెట్ చిత్రాలపై మోజు చూపటం ప్రారంభించారు.

86 లో అతితక్కువ చిత్రాలకు దర్శకత్వం వహించినా గొప్ప దర్శకుడుగా విశ్వనాథనే చెప్పుకోవాలి. ఎకు చిత్రాలకు దర్శకత్వం నెరపి ఎ. కోదండ రామిరెడ్డి, కోడి రామకృష్ణ ప్రథమస్థానం పొందారు. కోదండరామిరెడ్డిఇంత 87 వరకు బుక్ అయిపొయ్యాడట! సూపర్ డైరెక్టర్‌గా పేరుపొందిన రాఘవేంద్రరావుకు 86 అనుకూలంగాలేదు. రెండు మూడేళ్ళ నుండి పూర్తిగా తన ప్రతిష్ఠనే కోల్పోయిన దర్శకరత్న దాసరి ఆది దంపతులు, తాం(?)డ్ర పాపారాయుడు చిత్రాలు విజయవంతం కావడంతో తన పరువు నిలుపుకొన్నారు.

12 చిత్రాలలో నటించి, అత్యధిక చిత్రాలలో నటించిన ఘనత పొందారు శోభన్‌బాబు కాని,అందులో రెండుచిత్రాలు మాత్రమే విజయం సాధించడం గమ నార్హం. 10 చిత్రాలలోనటించి ద్వితీయ స్థానం పొందారు కృష్ణ. ఈయనవిజయా రెండుచిత్రాలు మాత్రమే బాగా ఆడాయి. కృష్ణ సింహాసనం, నాపిలుపే ప్రభంజనం చిత్రాల నిర్మాణంతో సంచలనం సృష్టించకమేకాకుండా, దర్శకత్వం వహించడం విశేషం! అతితక్కువ చిత్రాలలో నటించిన ప్రముఖ నటుడు అక్కినేని. ఆయన నటించిన కె చిత్రాలు విజయవంతం అయ్యాయి. బాలకృష్ణ నటించిన చిత్రాలలో ఎక్కువభాగం విజయవంతంకాగా, చిరంజీవి నటించిన దాదాపు అన్నిచిత్రాలు ఘోరంగా దెబ్బ తిన్నాయి. హీరోయిన్లలో 15 చిత్రాల్లో నటించి మొదటిస్థానం ఆక్రమించింది సుహాసిని. తర్వాత విజయశాంతి రాధ 14 చిత్రాలలో నటించారు. విజయశాంతి నటించిన చిత్రాలలో ఎక్కువభాగం విజయం సాధించాయి. 85 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించి రికార్డు సృష్టించారు చక్రవర్తి. ఎక్కువ చిత్రా లకు కథలను వ్రాసిన ఘనత పరుచూరి బ్రదర్స్‌దికాగా ఎక్కువ పాటలు పాడిన ఘనత బాలుదే.

86 సెప్టెంబరు నెలలో ప్రాంతీయ సెన్సార్ కేంద్రం హైదరాబాదులో నెల కొల్పడం తెలుగు చిత్రపరిశ్రమ సాధిం చిన ఘనవిజయంగా చెప్పుకోవచ్చు. వర్తమాన రాజకీయాలపై చిత్రాలు రావ డానికి నాంది పల్కింది 86. నాగార్జున, వెంకటేష్, కళ్యాణచక్రవర్తి, తులసీ రామ్, రమేష్‌బాబు తదితర యువహీరో లను పరిచయంచేసింది 86. ప్రఖ్యాత హిందీ నటులు తెలుగుతెరకు పరిచయం చేసింది కూడా. అనతి కాలంలో గొప్ప సంచలన యువదర్శకుడుగా కీర్తిగడించిన టి. కృష్ణ మృతిచెందడం తెలుగు చిత్రసీమకు తీరనిలోటు.

రాజకీయాలు చోటు చేసుకోవడంతో కుళ్ళిపోయింది సినిమా పరిశ్రమ. కొందరు సినిమా రంగంనుండి రాజకీయ రంగానికి ప్రవేశిస్తే మరికొందరు రాజ కీయ రంగంనుండి సినీరంగ ప్రవేశం చేశారు. వీరికి సరైన పరిజ్ఞానం, అను భవం లేనందున మంచి చిత్రాలు రాలేదు. చిత్ర నిర్మాణ వ్యయమూ పెరిగింది. సామాజిక దృష్టి బాధ్యత అన్న వి రాగం పెట్టి వెదికినా కన్పించదు. లేదు నేడు చిత్ర పరిశ్రమలో, చిత్ర నిర్మాణం మీద ఆశయాలు, నిర్దుష్టమైన అభిప్రా యాలుగాని వున్నవారు కరువైనారు. నటులలో కూడా నటన తగ్గిపోయింది. పైపై మెరుగులకు, వలువలకే ప్రాధా న్యత పెరిగింది. అసభ్యత, బూతుహీన చిత్రాలలో చోటు చేసుకున్నాయి. ఈ పరిస్థితి ఎక్కడికు దారితీస్తుందో ఎవరికీ అర్థంకాని విషయమై పోయింది. ★

## 1986 మనకేమి ఇచ్చింది?

# మళ్ళీ వస్తున్న జానపదాలు!

చాలామంది నిర్మాతల దృష్టి మళ్ళీ జానపద చిత్రాలమీద పడింది. హీరో కృష్ణంరాజుతో బి. విఠలాచార్య దర్శ కత్వంలో ఒక జానపద చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. సాంఘిక చిత్రాల కథల్లో వైవిధ్యం లేక పోతుంది. జానపద చిత్రమైతే అభూత కల్పనల మయం. తెలుగులో ఆడినా ఆడకపోయినా తమిళంలో డబ్ చేసి, ఎక్కువరేట్లకు అమ్ముకోవచ్చు.

సినిమాలలో నటించడానికి మరిగిన వారు ఇతర ఉద్యోగాలేం చేయలేరు. అలాగే సినిమాలు నిర్మించేవారు ఇతర వ్యాపారాలు చేపట్టలేరేమోనన్న భయం. ఏదోఒక చిత్రం తీస్తూనేవుండాలి. లేక పోతే బండి నడలదు. ఆ ప్రయత్నంలో దృష్టి జానపదగాథలవైపు మళ్ళుతోంది.

### ప్రజలు బాగా బుద్ధిచెప్పారు

మనమేంచేస్తే అది ఘనకార్యం, మనమేంతీస్తే అది హిట్ చిత్రం అని మితిమీరిన దర్శకులకు 'దొంగమొగుడు(?) కథం' లాంటి చిత్రం చక్కటి గుణపాఠం నేర్పింది. కథ పాతచింతకాయపచ్చడి, చిరంజీవి, విజయశాంతిలకు ఎన్ని కాస్ట్యూములలో చూపించినా ద్యూయెట్లను ఎంత భారీగా చిత్రీకరించినా గుండె కాయ అయినటువంటి కథలేనుగనుక చిత్రం గుటుక్కుమంది. కొన్ని చోట్ల మొదటిఆటచూసి బయటకువచ్చే ప్రేక్ష కులు బుకింగ్ ఆఫీసులవద్ద వున్న జనంతో "పరమచెత్త చిత్రం బోర్.... మీడబ్బులు వ్యర్థాచేసుకోకండి" అని పలహాలు ఇచ్చారటకూడా.

దీంతో మన ప్రేక్షకులకు ఇప్పు డిప్పుడే తెలివితేటలు వృద్ధిఅవుతున్నట్టు తెలుస్తోంది. చెత్తచిత్రాన్ని తిప్పికొట్టా లన్న కసితో వున్నారు. అయినా, నిర్మాతలేం పట్టించుకోవడంలేదు. "నష్ట మొస్తే కొనుగోలుదారులుకదా నాశన మయ్యేది. మాకేం!" అనుకుంటున్నారు.

ఇక బుద్ధిరావాల్సింది కొనుగోలు దారులకే "అగ్రశ్రేణి తారాగణం, భారీ ఎత్తున చిత్రనిర్మాణం" అంటూ సినిమా వారపత్రికలో పడే వార్తలనుచూసి మోస పోకుండా చిత్రం పూర్తిగాతయారయ్యాకే చూసి బాగుంటేనే కొనాలి.

1987 లో సినిమారంగంలోని వారి దృక్పథాలు మారి, చక్కని చిత్రాల నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషిచేస్తారని మనం ఆశించడంకన్నా చేయగల్గిందేమీ లేదు.

**మా మద్రాసు సినిమా ప్రతినిధి**

### సుమబా(?) కారాగారంలోనే వుండాలని హైకోర్టు తీర్పు

తమిళనాడు గూండా నిరోధక చట్టం కింద 21-5-85 న అరెస్టయిన నటుడు సుమబా 4 నెలల 10 రోజుల తర్వాత జామీనుమీద విడుదలై, హైకోర్టు ఆంక్ష లకు లోబడి చెంగల్పట్టులో వుంటూ, మద్రాసు నగర శివార్లలో వున్న ఎ. వి. ఎం. స్టూడియోలో మాత్రమే షూటింగ్ లలో పాల్గొనడానికి అనుమతించబడిన విషయం పాఠకులకు విదితమే. కాని, సుమబా జామీను రద్దుచేసి, చట్టప్రకారం మిగతా 7 నెలల 20 రోజుల కారాగార శిక్షను పూర్తిచేయాలని తమిళనాడు ప్రభుత్వం తరఫున మద్రాసు హైకోర్టులో పిటిషను దాఖలు చేయబడింది. 20-5-86 తో తనకు విధించబడిన

—తరువాయి 11 వ పేజీలో

'నమ్మినబంటు'లో రాధ, మురళీమోహన్

# తన చిత్రం కథే తనకు తెలియని నిర్మాత జాలిగాథ

ఇటీవల ఓ నిర్మాత నలుగురి ఎదుట తనబాధను వెళ్ళగక్కుతున్నాడు ఆయన నిర్మించిన భారీచిత్రానికి గొప్పదర్శకుని బుక్ చేశాడు ఆ దర్శకుడు రచయిత, సంగీత దర్శకుడు వగైరా సాంకేతికనిపు ణులను తన ఇష్టులోనివారినే సిఫారస్ చేసి, హీరో హీరోయిన్లుగా తనకిష్టమైన వారిని వేసుకుని, వెంటనే షూటింగ్ ప్రారంభించవచ్చు నన్నాడు. కథ ఏమి టని నిర్మాత అడిగాడట. దాంతో దర్శ కుడు తోకతొక్కిన త్రాచులా తారామండ లానికి లేచి, "నాలాంటి గొప్ప డైరెక్ట రును బుక్‌చేసుకుని, కథ ఏమిటని అడగ డానికి మీకెన్నిగుండెలుండాలి? మీరు ఖర్చుమాత్రం పెడుతూ, ఒక మూల కూర్చోండి అన్నిబాధ్యతలూ నేనే చూసు కుంటాను" అన్నాడట. నిర్మాత పాపం అలాగే మూల కూర్చున్నాడు. ఎప్పటి కప్పుడు ఏపోసీన్లు అనుకుని, సమయా

—తరువాయి 11 వ పేజీలో

**మద్రాసు విలేఖరి**

రాజశ్రీ బి. ఎస్‌సి., రాంప్రసాద్ బి. టెక్.
వీరి వివాహం 10 తేదీ కావలిలో జరిగింది.

## ★★ పెండ్లిండ్లు ★★

### డబుల్ ప్రోగ్రాం

రెండాటలు-ఒకే టికెట్ అంటారే ఆ విధంగా ఒకే ముహూర్తానికి రెండు పెండ్లిండ్లు జరిపారు, సింహపురిలో శాకాహారులకూ మాంసాహారులకు మజా చూపి పేరు పొందిన "నిర్మల బార్ అండ్ రెస్టారెంట్" అధిపతియైన శ్రీ పి. అయ్యుల్ రెడ్డి

కావలిలో ఒక "మినీయూనివర్శిటీ"యా అన్నట్లు వేలాది ఎకరాల ప్రదేశంలో అనేకాలైన పలు విద్యాసంస్థలను కలిపివేసి, వాటికే అంకితమై సేవ చేస్తున్న డి.ఆర్.గా సుపరిచితులైన శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి కుమారుడు విజయకుమార్‌రెడ్డి; శ్రీ అయ్యుల్ రెడ్డి కుమార్తె లక్ష్మి-

అయ్యుల్ రెడ్డి కుమారుడు ఆనంద బాబు; శ్రీ పాముూరు సుధాకర రెడ్డి కుమార్తె హిమ-

వివాహాలు 19 తేదీ నెల్లూరు టి టి డి లో అట్టహాసంగా జరిగాయి.

### డాక్టర్ కుమార్తె

చాల సంవత్సరాలపాటు నెల్లూరు పెద్దాస్పత్రిలోను, నెల్లూరు పరిసర ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలోను పనిచేసి ప్రస్తుతం కర్నూలు మెడికల్ కాలేజి బోధనా విభాగానికి బదిలీయైన ముక్కు నూటిక వి.పి. స్పెషలిస్టు డాక్టర్ పి సత్య నారాయణ-డాక్టర్ శ్రీమతి సుబ్బలక్ష్మి గారల తనయ లలితగార్గేయి; అనంతపురం - శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం తనయుడు సూర్యనారాయణ వివాహం కర్నూలులోని శ్రీ వెంకటాచలపతి కళ్యాణ మండపంలో జరిగింది

### సిద్ధవరపు పెండ్లి

శ్రీ సిద్ధవరపు రామలింగారెడ్డి తమ్ముడు ఎస్. వి. భాస్కర్‌రెడ్డి పుత్రిక దీపిక; హైదరాబాదు శ్రీ పి. పురంధర రెడ్డి పుత్రుడు వినోద్ వివాహం హైదరాబాదు మాసబ్ ట్యాంక్‌లోని రాజా మాన్షన్‌లో 12 తేదీ జరిగింది.

### ఇందుకూరుపేట వివాహం

ఇందుకూరుపేట వాసి, రాజకీయరైతు శ్రీ జొన్నలగడ్డ రామారావు కుమారుడు విష్ణువర్ధనరావు; వరసాపురం శ్రీ బట్టేపాటి యానాదయ్యనాయుడు కుమార్తె సుజన వివాహం 11 తేదీ శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది.

### తిరుమల కళ్యాణం

రుసుంచేసూలుకేసే శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణంకాదు; హృదయపూర్వము, ఆదర పూర్వకమైన స్వాగత మర్యాదలు విస్తరించిన శ్రీ టి. యోగయ్యనాయుడు కుమార్తె కళ్యాణం!

యోగయ్యనాయుడు హైదరాబాదులో స్థిరపడిన నెల్లూరీయుడు; అపారమైన అదృష్టమేకాదు, అసాధారణమైన స్నేహసంపద గలిగిన ప్రజ్ఞాశాలి; పార్టీల కతీతమైన రాజకీయవాదుల సన్నిహిత అనుబంధాలు కలిగిన సమర్థుడు

ఆ యోగయ్యనాయుడుగారి కుమార్తె ఉమాదేవి; కృష్ణాజిల్లా గండిగుంట వాసి, శ్రీ శృంగవరపు సూర్యచంద్రరావు కుమారుడు వెంకటేశ్వరరావుకళ్యాణం 10తేదీ తిరుమలలో కర్నాటక చారిటీస్ కళ్యాణ మండపంలో జరిగింది.





### కృష్ణారావు కుమారుడు

ప్రెసిడెంట్ పి ఎగా పనిచేసిన సామ్యవాదాభిమాని, సర్వప్రియుడు, గోదావరి జిల్లావాడు అని చెప్తే తప్ప నెల్లూరీయుడు గానే పరిగణించబడే శ్రీ పి కృష్ణారావు కుమారుడు, సిండికేట్ బ్యాంకీయుడు వెంకటనారాయుడు వి. శాం; నీలం సంజీవ రెడ్డిగారి మంత్రివర్గంలో సభ్యుడుగా వుండిన వర్ధిష్ణు గ్రంధి వెంకటరెడ్డి

—తరువాయి 12వ పేజీలో

## వార్డులు

(4 వ పేజీ తరువాయి)

కొన్నిటిలోనైనాకూడా చాలదు - కొత్తది కట్టించాల్సిందే!

వార్డుల విభజనకు సహజ సరిహద్దులను ప్రమాణంగా తీసుకున్నామని కమీషనరు చెప్పారు. 'సహజ సరిహద్దు' అంటే కాలువలు, రోడ్లు, రైలుకట్టలు వగైరాలు. కానీ వార్డుల విభజన మ్యాప్ పరిశీలిస్తే పూర్తిగా దాన్నే పాటించారని చెప్పలేకపోతున్నాం. ఒకటోవార్డు, 20 వార్డు వంటివిమాత్రం స్పష్టంగా, సహజ సరిహద్దులకు అనుగుణంగా వున్నాయి. మరి కొన్ని వార్డులు వంకర టింకరగా, గందరగోళంగా కన్పిస్తున్నాయి. రెండు వార్డుల మధ్యలో పీలికలాగా మరొక వార్డులోని కొంతభాగాన్ని చేర్చిన సందర్భాలూ వున్నట్లున్నాయి.

వార్డుల విస్తీర్ణం, ఎల్లలు రిజర్వేషన్లు నిర్ణయించడానికి జనాభాతోపాటు,కొందరు రాజకీయనాయకుల ఇష్టాయిష్టాలనుకూడా పరిగణనలోకి తీసుకున్నారా అనిపించేటంకల్లు తూంది. మునిసిపాలిటీలో ఎప్పుడు వార్డుల విభజన చేసినా, ట్రంకురోడ్డు, జాఫరసాహెబ్, సర్వేపల్లి, ఉయ్యాల కాలువలవంటి వాటిని సహజ సరిహద్దులుగా నిర్ణయించుకుని, వాటికి పడి ఎదమగా వార్డులు నిర్ణయించేవారు. కానీ ఈసారి కాపువీధి, రామలింగాపురంవంటి వార్డుల నిర్ణయంలో ఆ సాంప్రదాయం మట్టిలో కలిసిపోయినట్లుంది. కాపువీధి వార్డునుంచి మండపాలవీధిని ఊడబెరకడమే కాకుండా, ట్రంకురోడ్డు, ఉయ్యాల కాలువలకు అవతల, ఇవతలవుండే ప్రాంతాలనుకూడా కలిపారు. పొగతోట వార్డులో ట్రంకురోడ్డుకు పడమరగావుండే చాలాప్రాంతాలు కలిశాయి. రామలింగాపురం వార్డును మరీ చిందరవందర చేసినట్లున్నారు. ఇది అధికార్లకు అనుభవం లేక జరిగిన పొరపాటా, లేక రాజకీయ వాదుల వత్తిడి ఫలితంగా జరిగిందా అన్న విషయం తెలియదు.

అయితే ఈ వార్డుల గందరగోళమంతా పాత టౌన్‌లోనే జరిగినట్లుంది. విస్తరణ ప్రాంతాలలో వార్డుల విభజన సక్రమంగానే వుందంటున్నారు; దర్గామిట్టలో ఇదివరకు 4 వార్డులుంటే ఇప్పుడు వాటి సంఖ్య ఎనిమిదికి పెరిగింది.

రిజర్వేషన్ల విషయంలోకూడా ఆరోపణలు విన్పిస్తున్నాయి. మొదటి 20 వార్డులలో 14 వార్డులను రిజర్వుచేశారు. అంటే 70 శాతం పాతటౌనులో రాటుదేలిన మునిసిపల్ రాజకీయవాదులకు ఎన్నికల అవకాశం లేకుండాపోతుందన్నమాట అనేందుకే సాంప్రదాయసిద్ధంగా వచ్చే వార్డుకూడా రిజర్వుడులో కలిసిపోయింది. ఇవన్నీ కాకతాళీయంగా జరిగాయని నమ్మడం కష్టంగా వుంది!

మొత్తంమీద టౌనులో వార్డుల విభజన గందరగోళమైపోయింది. మునిసిపల్ రాజకీయాలలో పుట్టి పెరుగుతున్న వారికి కూడా అయోమయం కలిగేటంత అంచరగా జరిగాయి. అయితే మార్పు చేర్పులకు ఇది సమయంకాదు కాబట్టి, అందరూ సర్దుకొని పోవలసిందే! ★

## శివారెడ్డి పద్యాలు

నరజన్మ

ఎన్నోజన్మలెత్తిన
పున్నెము నరజన్మ దొరికిపోతేరారా
ఎన్నటికి, మృత్యుదేవత
పున్నది నీవెనుక ఎప్పుడో ఏదో!

పుట్టిన నాటనుండి
పట్టిగట్టుకొని యెటుల పొగడేదు, పు
ట్టనుంది కాలమృత్యువు
పొట్టబెట్టుకొని విడిచి పోనేపోదా!

దినగండము నూరేళ్ళని
మన పెద్దలు చెప్పినట్టిమాట నిజము, తె
లుసుకోవము, యీ దేహము
తనువు నీదిగాదు, చెడు, తహతహ
పడకూ!

పుట్టితోగట్టిన కొంపిది
అట్టే కలకాలమందు అంటవడకు, యీ
గుట్టు రహస్యము తెలిసిన

ఉట్టిదాం బుధులు వాన్ని అడిగితెలుసుకో,
మేకబెట్టి దీన్ని మేపు లక్షలకొద్దీ
కూడబెట్టి మిద్దె మేడ గట్టి,
గిట్టుబాటుగాదు పెట్టింది గాదోయ్
తేదిపోని ఆశ మానుకోరా!

అది నాదని యిది నాదని
కరము దొర్కొత్తురదే యెంతో కాలముకాదు!
తనరోజులు తీరగానే
యిది చెప్పితే వినాలి బుద్ధి తెచ్చుకొనిరా!

నీ ముత్తాతలు తాతలు
ఏమైపోయ్యారో యెవ్వరైనా తెలుసునా?
ఏమాత్రమూ తలంచక
ఏమేమో భ్రమలు దీనికి తెచ్చుకుంటావా?

భార్యరాదు వెంట, బంధుమిత్రులు రారు
తోడునీడ మిద్దెమేడ రావు,
కాటికిపోయేప్పుడు, కదలిపోయ్యేవాడు!
తనువు వీడి ఎటుకో తరలేనాడు!

## లింగవరం

(5 వ పేజీ తరువాయి)

పుండిపుంటేగదా, దొంగతనం జరిగేది, దొంగలను పట్టుకునేది.

ఈ మాట మంత్రికి మనవి చేస్తే ఆయన తారెత్తున ఎగిరిపడి ఆ సర్పంచ్ గాడినైనా లాక్కొచ్చి, లాకప్‌లో తొక్కండి అని హుకుం చేశారట; అందుకోసం వెళ్లిన పోలీసులు సర్పంచ్‌తోపాటు వందలాది గ్రామస్థులుకూడా వ్యాన్‌లో ఎక్కడానికి సిద్ధంకావడంతో, తెల్లముఖం వేసుకుని తిరిగి వచ్చేశారట.

ఇంతకూ వీరు మంత్రికి నిరసన తెల్పాలనుకున్న కారణం- తమ గ్రామాలను వ్యక్తిగత కక్షతో ముత్తుకూరుమండలంలో చేర్చినందుకల్లనే! ప్రక్కనేవున్న చిల్లకూరు మండలం వదలి, 80 కిలోమీటర్ల దూరంలోని ముత్తుకూరుకు పోవాలంటే ఎంతకష్టమో చెప్పాలనే వుద్దేశ్యంతోనే వారు నిరసన నినాదాలు వ్రాశారు. అదికూడా ఒక పథకం ప్రకారం జరిగినట్లు లేదు; అక్షరాలకత్తెరు అనుకుని పిల్లకాయలెవరో గోడలమీద పిచ్చిగీతలలాగా వ్రాసినట్లున్నారు. ఈ తాటాకు చప్పుళ్ళకే అంత భయపడిపోయాడంటే, పాపం శ్రీనివాసులురెడ్డిగారిని చూస్తే జాలికల్గుతూంది.

మంత్రి తమ గ్రామాలను ముత్తుకూరు మండలంలో చేర్చి కడగండ్లపాలు చేయడమే కాక, ఆ కారణంగా పోలీసులతో హింసించినందుకు నిరసనగా లింగవరంతోపాటు, గుమ్మళ్ళదిబ్బ, వరగలి, తమ్మినపట్నం, మన్నెంగుంట గ్రామాల సర్పంచ్‌లు ఐదుగురూ తమ పదవులకు రాజీనామా చేశారు.

అసలు తనన్నా, తన పదవి అన్నా, తన పార్టీ అన్నా గడ్డిపోచంత విలువ ఇవ్వని గ్రామంలో రిబ్బను కత్తిరించుకు మంత్రిగారెందుకు సిద్ధపడాలి? వారు రానివ్వలేదని చేతకానితనంతో చిందులెందుకు తొక్కాలి?

నిజానికి ఈ గ్రామంలో తావడుగు పెడితే అభాసుపాలు కాకతప్పదనేసంగతి ఆయనకెవ్వరో తెలుసు. అయితే కాంగ్రెస్‌కు పెట్టనికోటవంటి ఈ గ్రామాదులలో అలజడిరేపి, అశాంతి సృష్టించి, బలప్రయోగంద్వారానైనా లొంగదీసి, శేషారెడ్డి కుటుంబీకులపై కక్ష సాధించాలనేది ఆయన అభిమతం.

మంత్రిగారి ఈ దుష్టబుద్ధివల్ల లింగవరంలో రీటిక లాకపోవడమటుంచండి- మరింత సమైక్యమయ్యారా గ్రామస్థులు అన్పిస్తున్నది! తమ గ్రామాలను రాజకీయం కోసం 80 కిలోమీటర్లదూరంలోని మండలానికి విసిరేయడమే కాకుండా, ఇళ్ళు స్కూలుభవనాలు, రోడ్లు వంటి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలేవీ తమకు రానివ్వకుండా అడ్డుపడడమేకాక, పోలీసులేనన్నది ఎరుగని తమపై లాఠీలు ఝళిపించినందుకు వీరు మంత్రిపై మరీ మండిపడుతున్నారు. పోలీసు అధికారులు కూడా వాస్తవం గ్రహించి నెమ్మదించబట్టి సరిపోయిందిగాని, లేకుంటే పెద్ద అలజడే జరిగివుండేది. అందుకు డి. ఎస్. పి. ని అభినందించాలి!

* * *

ఇంతకూ ఆ అంగన్‌వాడి భవనం ఎంత సుందరంగావుందో చెప్పనేలేదు కదూ! అగ్గిపెట్టెలాంటి ఆ గదిని సిమెంట్ లేకుండా ఇసుక పోసి కట్టినట్లున్నారు. ప్రారంభోత్సవానికి ముందే గచ్చు లేచిపోయి వుంది. ద్వారబంధాలకు పుచ్చిపోయిన చెదకొమ్మలు నరికి తెచ్చినట్లున్నారు. అవి గాలికొడితే ఊగులాడుతున్నాయి. కలెక్టరుగారు ఈ భవనం సందర్శించి ఆ నిర్మాణ వైభవాన్ని పరిశీలించి, రాజకీయంగా ప్రభుత్వ సొమ్మును దోచేస్తున్న కాంట్రాక్టరును, వాటాల విషయంతప్ప, మరేమీ పట్టించుకోకపోగా, అనవసర రాజకీయ వివాదాలు సృష్టించిన సంబంధిత అధికార్లను కఠినంగా శిక్షించడం అవసరం. ★

## పంచాంగం

### వైకుంఠ ఏకాదశి

10-1-1987 వ తేదీ శనివారం వైకుంఠ ఏకాదశి.

### ధరలు

పుష్యమాసంలో సకల ధాన్యముల ధరలు పెరుగును.

### జనవరి తిథులు

3 శని చవితి రా. 11-59 గం. వ.
4 ఆది పంచమి రా. 10-45 గం. వ.
5 సోమ షష్ఠి రా. 9-37 గం. వ.
6 మంగళ సప్తమి రా. 8-54 గం. వ.
7 బుధ అష్టమి రా. 8-53 గం. వ.
8 గురు నవమి రా. 9-09 గం. వ.
9 శుక్ర దశమి రా. 9-38 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

## వ్యభిచారిణులు ఎప్పటికీ కామాంధుల కోర్కెకు బలి కావాలనా దర్శకుడు చెప్పేది?

# పూజకు పనికిరాని పువ్వు

[illegible] "పూజకు పనికిరాని పువ్వు"

పేరు చాలా గంభీరంగా, ఆకర్షణీయంగా వుంది. కాని అది అవసరం చిత్రంలో కనుమరుగయ్యాయి.

కథలో కొత్తదనంలేదు. నవ్విపోతాల్సిన అంశాలు కొత్తదనంలేదు. పాత్రలు, సన్నివేశాలు ఇదివరకు ఎన్నో తెలుగు, హిందీచిత్రాల్లోనూ చెదురుమదురుగా కనుపించాయి. పాత విషయాలను పాతదనంగానే చూపడంలో [illegible] పనికిరాని చిత్రంగా తయారైంది.

[illegible]

పూజకు పనికిరాని పువ్వుగా చూపబడిన సీత పాత్రను అర్థరహితంగా నడిపించారు. మనిషి శైలుకదనంలో అమె తప్పుతేదు కాని కఠినం మనసులో నైనా పవిత్రత కనుపించదు. [illegible]

[illegible]


### చిత్రసమీక్ష

★

గిద్దలూరు గోపాలరావు


[illegible]

## మరో చిరంజీవిమార్కు చెత్తచిత్రం-చాణక్య శపథం

[illegible] రచనానికి నిదర్శనమే ఈ సినిమా!

విధిని సక్రమంగా నిర్వర్తించే ఎక్సైజ్ అధికారి చాణక్యకోసం తన సర్వస్వమనుకుల్ని, సర్వకాలాన్ని ఒడ్డి, మంచిచేసుకునే దారిలో విఫలుడై, తన బలంతో, బలగంతో ఓడించాలని ప్రయత్నించి ఓటమిని చవిచూసిన కోటీశ్వరుడు రాజా, వీరిద్దరి కథ గర్జనకే ఈ చిత్ర ప్రధాన కథాంశం.

ఓ విరుద్యోగి చాణక్యకోసమే రాజా విందు ఏర్పాటుచేసి ఆహ్వానించడం, అవిందుకు అత్యంత ప్రధానమైనవరవిలో పున్న ఇన్స్పెక్టర్ జనరల్, కలెక్టరు లాంటి ప్రముఖవ్యక్తులు సాధారణ ఆహ్వానితులు కావడంలాంటి అవాస్త [illegible]

[illegible] అందలమెక్కి కూర్చొరు....! ఇది దర్శకుని పాత్ర చిత్రణా వైఫల్యంగా పరిణమించింది.

చాణక్యను ప్రథమంగా రాజా తన కునుమలద్వారా ఎదుర్కొని తర్వాత తానే రంగప్రవేశం చేసివుంటే ఈ సన్నివేశాలు రక్తికట్టేవి. ఈ సినిమాకథనాన్ని కథాంతరంగాకాక నటులకోసంనుంచినదిగా జరగడంతో ఇది మరో చిరంజీవి మార్కు చిత్రంగానే మిగిలిపోయింది. ఫైటులు, [illegible] విజ్ఞానం సంగతి సరేసరి, వినోదం ఆశించినవారికి నిరాశే ఎదురైంది.

చిరంజీవి చిత్రాల్లో కథానాయకుడిగా ఆయన ప్రతిభకు తగిదితేకుండా ఉన్నట్టు [illegible]


### సమీక్ష

సి. నారాయణరావు


[illegible]

★



## సినిమా

(9 వ పేజీ తరువాత)

[illegible]

### కొత్తగా రిజిస్టర్ చేయబడిన చిత్రాల పేర్లు

[illegible]

'[illegible]'.

### నిర్మాత జాలిగాథ

( 9 వ పేజీ తరువాత )

[illegible]

### పోస్టేజి మూడురెట్లు పెరిగింది

# చిన్న పత్రికలు చావవలసిందేనా?

'మ్యాయుజర్ /స్ట్' గా ప్రజలకు ఉపకరించే పత్రికలు 1 తేది ప్రభుత్వం పెంచిన తపాలారేట్లు ఇచ్చింది. ఈ పెంపు ఒకటోతేది నుండి పోస్టేజీ రేట్లు పెంచిన విషయం పాఠకులకు తెలుసు. రెండూ భరించడానికి పాఠకులు సిద్ధంగా లేరు.

పోస్టల్ రేట్లు అన్నిరకాలకు పెరిగాయి, పాత, కొత్త రేట్ల వివరం దిగువ ఇస్తున్నాము.

| | పాతరేటు | కొత్తరేటు |
|---|---|---|
| పోస్టు కవరు | 0.55 | 0.70 |
| కవరుమడతైన | 0.50 | 0.60 |
| ఇంలాండుకవరు | పెరగలేదు | |
| కార్డు | " | |
| ప్రింటువున్న కార్డు | 0.25 | 0.40 |
| పత్రికలు- | | |
| 50 గ్రాములలోపు | 0.05 | 0.15 |
| 100 గ్రా. వరకు | 0.15 | 0.25 |
| పార్శిల్- | | |
| (500 గ్రా. వరకు) | 3.00 | 4.00 |
| రిజిస్ట్రేషన | 2.75 | 4.50 |
| వి. పి. చార్జీలు | 5.90 | 7.65 |
| అక్నాలెడ్జిమెంటు | 0.30 | 0.50 |
| సర్టిఫికేట్ ఆఫ్ పోస్టింగ్ | 1.00 | 2.00 |
| మనీ ఆర్డరు- (రూ 50 ల వరకు పెరగలేదు) ఆపైన ప్రతి రూ 10 లకు- | 0.30 | 0.40 |
| పోస్టల్ ఆర్డరు రూ 10 లకు | 0.30 | 0.50 |

పై రేట్లను గమనిస్తే ఇంలాండుకవరు, కార్డు రేట్లు పెరగలేదనితప్ప తక్కిన వన్నీ ప్రజలపైన్ని బండవేసినదానితో సమానమే! పత్రికలకైతే గుండె పగులుతున్నది!!

పత్రికల పోస్టింగ్ రేటు ఒక్కసారి మూడు రెట్లు పెంచివేయబడింది. ఈ పెరుగుదల ప్రభావం చిన్న పత్రికలమీద ఎంతగా వుండేది చిన్న పత్రికలు తాలూకు ఎన్నో విధాల ద్వారా మనకు మద్దతు... పెంపకం కూడా వారికి భారం కాదు; పార్టీలు అన్నీ పట్టాలు... ముఖ్యమైన పట్టణ కేంద్రాలనుండే ఎన్నో, వ్యాపార రవాణా అవుతాయి. ఈ రేటు పెరుగుదల ఎక్కువభారమంతా చిన్న పత్రికలమీద; ముఖ్యంగా కేవలం పోస్టులో తెప్పించుకునే 'జమీన్‌రైతు' వంటి పత్రికల మీదనే జమీన్‌రైతుకు వుండేదంతా చందాదారులే; వారందరికీ పోస్టులోనే పత్రికలుపోతాయి. గతవారం వరకు పత్రికకు 0.05 ల బిళ్ళ సరిపోయేది; ఈ వారం నుండి 0.15 లు వేయాలి అంటే సంవత్సరానికి పత్రిక పోస్టుచేయడానికే ఇదివరకటికంటే అదనంగా రూ 5-20 లు అవుతుంది. (అదనంగా వారానికి పదిపైసల వంతున 52 వారాలకు).

పత్రిక పోస్టింగేకాక చందాకోసం కార్డు వ్రాసేటప్పుడు రూ. 0.25 లతో సరిపోయేది, 1 తేది నుండి 40 పైసలు అవుతుంది; అంటే ఒక్కో కార్డుకు పదిహేను పైసలు అదనం. పార్శిల్ రేట్ల పెరుగుదలకూడా అదనపుభారమే అంతకంటే బరువైన విషయం వి.పి. చార్జీలు. వి.పి. చార్జీలు ఇదివరకే పెరిగాయి; పూర్వం రూ. 5.90 లు అయితే ఇప్పుడు రూ. 7-65లు! చందా వసూలుకు ఇక నిషేధమేనన్నమాట! ఈ విధంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా పత్రికల మీద, ముఖ్యంగా చందాదారులమీద ఆధారపడిన 'జమీన్‌రైతు' వంటి చిన్న పత్రికలమీద మోయరానంత భారం పడుతున్నది.

ఇదివరకు పత్రిక పోస్టు చేయడానికి 0-02 ల బిళ్ళ సరిపోయేది; తర్వాత దాన్ని ఐదు పైసలు చేశారు; ఇప్పుడు దాన్ని ఒక్కసారిగా 0.15 లకు పెంచారు. పత్రికకు పదిహేను పైసలు పోస్టేజి అంటే చిన్న పత్రికలను చావుతో సమానమే ప్రభుత్వం చిన్న పత్రికలను తానుగా గొంతుపిసికి చంపలేక, తమకు తాముగా క్రమంగా చావమని ఉరిని బిగించినట్లుగా అనిపిస్తున్నది. ప్రభుత్వం లక్షలు కోట్లు గడించే పెద్దపత్రికలను వదలి చావలేక బ్రతికివున్న చిన్న పత్రికలమీద పడటం శోచనీయం. ప్రభుత్వం ఈ విషయాన్ని పునరాలోచించాలి; పత్రిక పోస్టేజిని పెంచకుండా మామూలుగా కొనసాగించేటట్లు చూడాలి. తమ కోసం కాకపోయినా, చిన్నపత్రికల కొరకైనా దినపత్రికలు; పత్రికా సంఘాలు; పార్లమెంటు సభ్యులు ఆందోళనచేసి, ప్రభుత్వంమీద ఒత్తిడితెచ్చి చిన్న పత్రికలకు సహాయం చేయాలని కోరుతున్నాము. ★





## పెండ్లిండ్లు

(10 వ పేజీ తరువాయి)

నాయుడుగారి మనుమరాలు; అంటే ఆంధ్రప్రదేశ్ అటామిక్ స్పెషల్ ... రిజిస్ట్రారు శ్రీ జి.వి. నరసింహారావు కుమార్తె ఉమాభారతి బి.ఎ వివాహం 11 తేది హైదరాబాదు రాంకోటిలోని ... భవనంలో జరిగింది.

ఈ సందర్భంగా శ్రీ కృష్ణ రావు 14 తేది నెల్లూరులో ఉపాహారవిందు చేశారు.

### పోలీస్ పరిణయం

నెల్లూరు పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ కె నరసింగరావు బి. ఎ. కుమార్తె శర్మ బి ఎస్‌సి, తెంగుళూరు కస్టమ్సులో అసిస్టెంటు కలెక్టరు శ్రీ కె. కృష్ణారావు కుమారుడు, ... ప్రసాద్ (రమేష్) బి. ఎస్‌సి, వివాహం 24తేది నెల్లూరు టి.టి.డి లో జరిగింది.

### మాదరజా స్టోర్సు

మాదరజాస్టోర్స్ అధినేత శ్రీ డి. వి. చలపతిరావు పౌత్రి; అంటే శ్రీ డి. వరసింహారావు కుమార్తె వాణి, కావలి దుగ్గిరెడ్డి మాలకొండయ్య కుమారుడు జయచంద్ర వివాహం 7 తేది నెల్లూరు టి. టి. డి. లో జరిగింది.

### సూళ్ళూరుపేట పెండ్లి

సూళ్ళూరుపేట, శ్రీ ఆనంద కృష్ణయ్య తనయుడు ... ఏ జె కుమార్; మద్రాసు, శ్రీ ... తనయ గాయత్రి వరిణయం 11 తేది మద్రాసు ... లోని 'ధర్మప్రకాశ్'లో జరిగింది.

### బంగారు పెండ్లి

కె. ఎస్. వి. జ్యుయలర్స్-శ్రీ గుమ్మడి కృష్ణమోహనరావు కుమార్తె; స్వర్గీయ కనుమర్లపూడి నారాయణశెట్టి గారి పౌత్రి తిరుమలకుమారి ఎం ఏ, బి ఇడి ... ప్రసాద్ ... కుమారుడు ఇంజనీర్ ... ప్రాక్టీసునర్ శ్రీ ... కుమారుడు ... బి. ఇ.. ఎం, బి ఎ. వివాహం డిసెంబరు 26 తేది మోకాల ... కళ్యాణ మంటపంలో జరిగింది.

### డాక్టర్ల పరిణయం

తిరుపతి యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి- డాక్టర్ శ్రీమతి సుజనాతి కుమారుడు డాక్టర్ శరత్‌కృష్ణ; కరేడు శ్రీ కె. కృష్ణారెడ్డి కుమార్తె డాక్టర్ రోహిణి పరిణయం 10 తేది తిరుచానూరు రోడ్డులోని శ్రీ నివాస కళ్యాణ మంటపంలో జరిగింది.

### కావలి వివాహం

కావలి న్యాయవాది శ్రీ వి. వి. నరసింహాచార్యులు కుమార్తె ... శ్రీ బి ఎస్‌సి, మద్రాసు డిప్యూటీ కాని ... శ్రీ పి. రాఘవాచార్యులు కుమారుడు, అంకలేశ్వర్‌లోని ఆయిల్ కంపెనీలో పనిచేస్తున్న ... ప్రసాద్ వివాహం 10 తేది కావలిలో వైభవంగా జరిగింది.

### గూడూరు వివాహం

మైకా సంతకష్నులు, విద్యాదాత, లైన్స్ క్లబ్ మాజీ గవర్నరు, వివాదరహితులు శ్రీ సి. వి. కృష్ణయ్య-వనజాక్షమ్మగారల తనయ ధరణి; ఒంగోలు మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ బి. బాలయ్య కుమారుడు విష్ణు ప్రసాద్ ఎం. బి ఎ ల వివాహం 7 తేది తిరుచానూరురోడ్డులోని శ్రీనివాస కళ్యాణమండపంలో జరిగింది

### అన్నవరం పెండ్లి

నెల్లూరీయులు, రిటైర్డ్ జిల్లాజడ్జి శ్రీ ఎం. రామేశ్వరరావుగారి కుమారుడు, బెంగుళూరులోని ... అసిస్టెంటు ఇంజనీరుగా హైదరాబాదులో పనిచేస్తున్న ... భాస్కరరావు; అమలాపురం అడ్వొకేటు శ్రీ డి. నాగేశ్వరరావు కుమార్తె డాక్టర్ ... వివాహం 4 తేది అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి ఆలయంలో జరిగింది.

ఈ సందర్భంలో శ్రీ రామేశ్వరరావు నెల్లూరులో 'రిసెప్షన్' ఏర్పాటుచేశారు.

### కోవూరు పెండ్లి

అల్లూరు వ్యవసాయాధికారి శ్రీ పి. మోహనరావు బావమరది పెంటేల రమేష్ బాబు బి. కాం., కోవూరు శ్రీ సింగంశెట్టి విశ్వనాథం కుమార్తె అనంతలక్ష్మిలకు 3 తేది కోవూరు కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో వివాహం జరిగింది.

### హైదరాబాదు పెండ్లి

కావలి మాజీ శాసన సభ్యుడు శ్రీ పాతళ్ళపల్లి వెంగళరావు మనవలు, అంటే శ్రీ మోతేపల్లి వెంగయ్య కుమార్తె నాగరత్నం; అమ్మిగుంట, శ్రీ ధనాలపాల కొండయ్య కుమారుడు వెంకటరత్నంల వివాహం 11 తేది హైదరాబాదులో వెంగళరావు ఇంట జరిగింది.

### టి. డి. టి. కుమార్తె

రిటైర్డ్ టి. డి. టి. శ్రీ పి. కల్యాణం మయ్య కుమార్తె భార్గవి; బెంగుళూరు శ్రీ ఎం. వి. గోవిందయ్య కుమారుడు, 'మైకో' ఫ్యాక్టరీ రమేష్ వివాహం 11 తేది నెల్లూరు అంబేద్కర్ భవనంలో జరిగింది. ★

# జిల్లావార్తలు

(5 వ పేజీ తరువాయి)

పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జి. శ్రీనివాసరావు మొదటి బహుమతి, ఒంగోలు ఎస్. హనుమంతరావు రెండవ బహుమతి పొందారు. జానపదగీతాల్లో కుమారి పి. పద్మావతి, నెల్లూరు ప్రథమ బహుమతి, కుమారి లక్ష్మీనత్య, శ్రీదేవి కావలి ద్వితీయ బహుమతులు గెల్చుకొన్నారు. సినిమా పాటల్లో పి శ్రీనివాసరావు, అమలాపురం పి రాజా గూడూరు వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు.

### ఆత్మకూరు రైతు సంఘానికి లక్ష 66 వేల లాభం

ఆత్మకూరులోని సిండికేట్ రైతుల సేవా సహకార సంఘం ఈ ఏడాది లక్షా 66 వేలా 933 రూపాయల లాభం ఆర్జించిందట. మొన్న జరిగిన 10 వార్షిక మహాసభలో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. శ్రీనివాసరావు చెప్పారు. 85-86 సంవత్సరానికి సంఘంలో జరిగిన మొత్తం వ్యాపారంవిలువ 38 లక్షా 42 వేలట.

ఈ మహాసభకు అధ్యక్షతవహించారు. సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ ... దంద్రయ్య, మాధవరావు, సిండికేట్ బ్యాంకు మేనేజర్ శ్రీ ప్రసాద్, జిల్లా ప్రతినిధి శ్రీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు.

### గూడూరు పి ఆర్ క్లబ్ ఎన్నిక

గూడూరు పి ఆర్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక 25 తేది జరిగింది. అధ్యక్షుడుగా శ్రీ కోటారెడ్డి సుబ్బరామిరెడ్డి, కార్యదర్శిగా ఎల్లసిరి గోపాలరెడ్డి, లైబ్రరీ కార్యదర్శిగా మనుబోలు రామలింగారెడ్డి, కోశాధికారిగా ఎం. శివయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎమ్. రామకృష్ణారెడ్డి, పూడి సుబ్రహ్మణ్యం, కాటంరెడ్డి మల్లారెడ్డి, ఎల్లా సుందరరామరెడ్డి, కైలాసం కృష్ణారెడ్డి, కోడూరు బాలకృష్ణారెడ్డి, మల్లవరపు పెంచలయ్య, ఎస్. రామమోహనరావు, తి. శ్రీనివాసులు, దేగపూడి దశరథరామరెడ్డి ఎన్నికైనారు.

### కామినేనిపాళెం కారుచీకటి

బుచ్చి సమితికి చెందిన కామినేనిపాళెంలో ఆరునెలలుగా కారు చీకట్లు క్రమ్మివున్నాయట. ఊరికి సంబంధించిన రెండు ట్రాన్స్‌ఫార్మర్ కుబ్బ గుంటపాళెంలో వుందట. అదిపనిచేయకపోవడంతో గ్రామంలో కరెంటుదీపంవెలిగే ప్రాప్తం కల్గడంలేదు. తమ ఇళ్ళలో దీపం వెలిగించే పుణ్యాత్ములకోసం ఎదురు చూస్తున్నారు వీరు; ఇంకెన్ని నెలలకు ఫలిస్తుందో వారి నిరీక్షణ?

### పేరారెడ్డిపల్లె యువతిపై యాసిడ్

ఆత్మకూరు మండలం పేరారెడ్డిపల్లెలో ఒకయువతి కుమ్మరిలక్ష్మమ్మ ఒంటిపైని ఎవరో యాసిడ్‌ పోశారట. అమెకు ముఖం నుంచి పాదం వరకు ఎడమవైపు శరీరం కాలి, బొబ్బలెక్కి పోయిందట. నెల్లూరు పెద్దాస్పత్రిలో చేర్పించారు.

లక్ష్మమ్మకు తెలుతెరుగుకున్న అలవాటున్నాయని, అయితే వెరుకూరు వెంకయ్య అనే అదేగ్రామస్తుడి వాంఛ తీర్చడానికి నిరాకరించడంతో, అతడే దుర్గాతానికి పాల్పడ్డాడని పాలీసుల అనుమానం.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)